www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
కరీంనగర్
బుధవారం ○ 30-8-2017

క్రీడల అభివృద్ధికి ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం...



20లో

- ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- జాతీయ క్రీడాదినోత్సవంలో ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

జిమ్నాస్టిక్స్ విన్యాసాలు ప్రదర్శిస్తున్న క్రీడాకారిణి

-కరీంనగర్ స్పోర్ట్స్

రైతుల అరెస్టుపై రచ్చ



- కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం
- రైతు సమన్వయ కమిటీలో రాజకీయ జోక్యంపై చర్చ
- వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా మాజీ మంత్రి శ్రీధర్‌బాబు సహా 300 మంది రైతులపై కేసులు నమోదు చేయడంపై కాంగ్రెస్ సభ్యులు నిరసన తెలిపారు.. ఈ కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.. దీంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.. ఇదే సమయంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ నరహంతక కాంగ్రెస్ నాయకులకు కేసుల గూర్చి మాట్లాడే అర్హత లేదని అన్నారు.. జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గంగుల కమలాకర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.. ఇరు వర్గాల సభ్యులు లేచి తమ నేతలకు అనుకూలంగా మాట్లాడారు.. చివరకు జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ జోక్యం చేసుకుని నచ్చజెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.. అనంతరం ఆమె మాట్లాడుతూ సమయాభావం వల్ల, మిషన్‌భగీరథ తదితర సమావేశాలునందున వ్యవసాయం, విద్య, వైద్యంపైనే చర్చించి సమావేశాన్ని ముగిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్య మిస్తోందన్నారు. నాలుగు నెలల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు కార్పొరేట్ స్థాయి ఫర్నీచర్‌ను సమకూర్చుతామని తెలిపారు.

- కరీంనగర్ టౌన్

వివరాలు మధ్యపేజీల్లో



సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ, జడ్పీటీసీలు

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

- నాలుగు నెలల్లో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు
- అంచెలంచెలుగా పాత జిల్లాల్లో వైద్య కళాశాలల ఏర్పాటు
- పార్టీలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి
- రూ.40 కోట్లతో ఆసుపత్రుల ఆధునికీకరణ
- వాటర్ హబ్‌గా కరీంనగర్
- రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

వివరాలు మధ్యపేజీల్లో

నామమాత్రంగా..

- వ్యవసాయం, వైద్య అంశాలకే పరిమితం
- రెండున్నర గంటల్లోనే సమావేశం పూర్తి

స్వప్నం..సాకారం

ఉపయోగంలోకి గోదావరి జలాలు

ఎత్తిపోతల పథకం ద్వారా బీడు భూములకు సాగునీరు

రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి

సస్యశ్యామలం కానున్న 12 వేల ఎకరాల ఆయకట్టు

8లో

'మిషన్ భగీరథ'

డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి

మంత్రి ఈటల రాజేందర్



6లో

కరీంనగర్‌లో 'టాస్క్‌ఫోర్స్' తనిఖీలు...

- అక్రమ దందాలపై ఫుడ్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి దాడి
- పాచిపోయిన బిర్యాని, బూజుపట్టిన పచ్చళ్ల పట్టివేత
- అనుమతి లేకుండా, కల్తీ పదార్థాలతో ఐస్‌క్రీం తయారీ గుర్తింపు
- ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్‌లో పరీక్షల కోసం శాంపిళ్ల సేకరణ...
- నిర్వాహకులపై కేసులు నమోదు

- కరీంనగర్ క్రైం

7లో



పట్టుబడిన కల్తీ పదార్థాలతో టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఎస్‌జీఎఫ్ జాతీయ

క్రీడల నిర్వహణకు కృషి

● జిల్లా జట్లకు క్రీడా కిట్లు

● 'ఆంధ్రజ్యోతి'తోఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సయ్య



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడలను జిల్లాకు కేటాయిస్తే పోటీలను ఘనంగా నిర్వహిం చేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్సయ్య అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలిపారు.

ఆంధ్రజ్యోతి: నూతన కార్యదర్శిగా మీ అనుభవం?

నర్సయ్య: జిల్లాల పునర్విభజన తర్వాత మొదటిసారి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా నియామకం చాలా సంతోషాన్నిస్తోంది. జిల్లాను క్రీడారంగంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తాను.

ఆంధ్రజ్యోతి: జిల్లా, జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల వివరాలు తెలపండి..?

నర్సయ్య: ఇప్పటికే మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాము. త్వరలో జిల్లాస్థాయి పోటీల షెడ్యూల్‌ను విడుదలచేసి క్రీడలను నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తర్వాత మిగతా జిల్లాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి జోనల్‌స్థాయి పోటీలను నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాకు ఏవైనా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు అలాట్ అయ్యాయా?

నర్సయ్య: జిల్లాకు రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు అలాట్ అయ్యాయి. ఈ పోటీలను ఘనంగా నిర్వహించనున్నాం. ఎస్‌జీ ఎఫ్‌ఐ జాతీయ పోటీలను అలాట్ చేస్తే తప్పకుండా నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: రాష్ట్ర పోటీలకు వెళ్లే జిల్లా జట్ల పరిస్థితి ఏమిటి?

నర్సయ్య: రాష్ట్ర పోటీలకు జిల్లా స్థాయి పోటీల్లో నిర్వహించనున్నాం. రాష్ట్ర పోటీల్లో జిల్లాకు మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ఎంపిక చేస్తాం. జిల్లా జట్లకు క్రీడా దుస్తులను, కిట్లను అందించనున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా మీ కార్యాచరణ ఏమిటి?

నర్సయ్య: ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా మొదట జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాను. భవిష్యత్‌లో అందరి సహకారంతో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించాలనుకుంటున్నాను. ఎస్‌జీఎఫ్ క్రీడలకు శాశ్వతంగా ఒక కార్యాలయం, ఒక క్లర్క్‌తో ఉంచేందుకు అధికారులతో చర్చిస్తున్నాం.



యోగాపై పట్టు... ఖేల్

విజయానికి మెట్టు

● రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్: వివిధ క్రీడాంశాల సాధనలో యోగా ఒక భాగమైతే.. క్రీడాకారుల విజయానికి తిరుగే ఉండదు. క్రీడాకారులకు శారీరక ధృడత్వంతోపాటు మానసిక నిశ్చలతను, ధృడ సంకల్పాన్ని, ఏకాగ్రతను, పట్టుదల, శ్రమించేతత్వం, క్రీడా నైపుణ్యతలను యోగా శిక్షణ మెరుగుపర్చి విజయానికి ఒక మెట్టులాగా పనిచేస్తుంది. ఒలంపిక్స్‌లో అపజయాన్ని చవిచూసిన అనేక మంది యోగా మార్గాన్ని అవలంభించి విజయం సాధించటం మనం చూస్తున్నదే... కొన్ని సంవత్సరాల నుంచి ప్రాంతీయ క్రీడా పాఠశాల కరీంనగర్‌లో వివిధ క్రీడలను నేర్చుకొంటున్న వారికి వారివారి క్రీడాంశాలతో పాటు యోగా శిక్షణ తప్పనిసరి, రెజ్లింగ్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, జూడో, వాటర్ స్పోర్ట్స్, విద్యార్థులు వారి క్రీడలతోపాటు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయడం వల్ల మెరుగైన ఫలితాలు పొందుతున్నారు. ప్రత్యేకంగా యోగాలో ఇప్పటివరకు ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పాల్గొని పతకాలు సాధించారు. యోగాలో 18 గోల్డ్, 11 సిల్వర్, 9 బ్రాంజ్, సాధించి తమకు, తిరుగులేదని నిరూపిస్తున్నారు.



జాతీయ స్థాయిలో పతకం సాధిస్తా...

● వి అమిత



నేను గత రెండు సంవత్సరాల నుంచి యోగా చేస్తున్నాను. గత సంవత్సరం ఆదిలాబాద్ జిల్లా బాసరలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా అసోసియేషన్ పోటీల్లో పాల్గొన్నాను. ఈ సారి జాతీయ స్థాయిలో యోగా పోటీల్లో పతకాలు సాధించుటకు నిరంతరం సాధన చేస్తున్నాను. యోగాతో పాటు ఇతర క్రీడల్లోను పాల్గొంటున్నాను.

యోగావల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది..

● ఆర్ సాయి అనిత



యోగాసనం వల్ల రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించడమే కాకుండా తమకు జ్ఞాపకశక్తి పెరుగుతంది. తద్వారా చదివినవి గుర్తుంటున్నది. రోజంతా చురుకుగా ఉంటున్నాను. అటు చదువు క్రమశిక్షణ, పతకాలు సాధించేందుకు యోగా మాకు ఎంతో ఉపయోగపడుతుంది.

జాతీయస్థాయిలో గోల్డ్ మెడలే నా లక్ష్యం...

● వసంత



గత సంవత్సరం ఢిల్లీలో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ యోగా పోటీల్లో పాల్గొన్నాను. విశేష ప్రతిభ కనబరిచాను. కానీ మెడల్ సాధించలేకపోయాను. ఈసారి ఎక్కువ సాధనచేసి యోగా పోటీల్లో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాలని ప్రతిరోజు క్రమం తప్పక సాధన చేస్తున్నాను. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలన్నదే నా లక్ష్యం.

క్రీడా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే లక్ష్యం...

● జి గౌతమి



యోగా చేయడం వల్ల రాష్ట్ర, జాతీయ స్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించాను. అలాగే యోగాతో చిన్న చిన్న వ్యాధులు అస్తమా, దగ్గు, జలుబు, నరాల బలహీనత వంటివి, శ్వాస సంబంధిత, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులు కూడా నయమవుతున్నాయి. యోగాలో అనేక పతకాలు సాధించి క్రీడా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే నా లక్షయం. అందుకే నిత్య శిక్షణలో పాల్గొంటున్నాను.

క్రీడాకారులకు యోగా ఒక వరంలాంటిది...

● వి కిష్టయ్య, యోగా కోచ్,
తెలంగాణ క్రీడా పాఠశాల కరీంనగర్



యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు కేవలం మనస్సుకు సంబంధించిన వ్యాయామం కాదు, మనస్సు శరీరం రెండూ కలిసి కట్టుగా సమైక్యంగా పని చేసి క్రీడాకారుడు విజయం కైవసం చేసుకోడానికి ఉపయోగపడుతుంది. దేహానికి సంబంధించిన వ్యాయామ పద్ధతులు ఎన్ని ఉన్నా మనస్సును నియమించే పద్ధతి లేకేంటే గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి. యోగా సాధన వల్ల క్రీడాకారులకు ఉద్రేకమును, కోపాన్ని, భయాన్ని, క్షణికావేశాన్ని అదుపులో ఉంచుకోవడమే కాకుండా పరిస్థితులకు అనుకూలంగా మంచి ఉద్రేకాన్ని ప్రదర్శించగల శక్తి యోగాద్వారా వస్తుంది.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

పాఠశాలల్లో ఆరోగ్య వ్యాయామ విద్యను ప్రవేశపెట్టాలి

● కె సమ్మయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: వ్యాయామ విద్యలో భాగమైన ఆరోగ్య వ్యాయామ విద్యను రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. పాఠశాల స్థాయిలో ఈ విద్య తప్పనిసరి. విద్యార్థులకు ఆరోగ్యంపై శ్రద్ధ, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తప్పక తెలియజేయాలి. వ్యాయామ ఉపాధ్యాయుల ఒరియంటేషన్ కోర్సులో పీఈటీలకు ఈ విద్యపై శిక్షణ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎలాంటి సిలబస్‌ను రూపొందించలేదు. సిలబస్‌తో ఈ విద్యపై పీఈటీలకు అవగాహన కల్పించి వారు విద్యార్థులకు బోధించేలా కృషి చేయాలి. నూతన ఉద్యోగుల పాలిట శాపంలా మారిన సీపీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పురాతన పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. పాఠశాలస్థాయిలో విద్యార్థులకు అన్ని క్రీడాంశాల్లో శిక్షణనిచ్చేందుకు అవసరమైన క్రీడా సామగ్రిని ప్రభుత్వం పాఠశాలలకు అందించాలి. పాఠశాలలకు అవసరమైన క్రీడా నిధులను పాఠశాలలకు నేరుగా అందించాలి. దీంతో విద్యార్థులక వసరమైన పద్ధతిలో నిధులను ఖర్చు చేసే అవకాశం వ్యాయామ ఉపాధ్యాయులకు కలుగుతుంది.



ఉద్యోగి వాయిస్

చిన్నారుల భద్రత కోసం భారత యాత్రలో పాల్గొనండి..

ఎంపీ వినోద్‌కుమార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేటి చిన్నారులే రేపటి పౌరులు, వారి రక్షణ మనందరి బాధ్యత. ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకోవాలనుకునేవారు సెప్టెంబర్ 21న కైలాష్ సత్యార్థితో కలిసి హైదరాబాద్‌లో నిర్వహించే భారత యాతక్రలో పాల్గొనాలని ఎంపీ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ యాత్ర హైదరాబాద్ నుంచి నాగపూర్ వెళ్లే సందర్భంలో కరీంనగర్ మీదుగా సాగాలని కోరారు. అలాగే కరీంనగర్ ప్రజలు ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని, అధిక సంఖ్యలో భారత్ యాత్రలో పాల్గొనాలని ఎంపీ పిలుపునిచ్చారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా వంటి దురాగతాలపై చాలాకాలంగా పోరాడుతూ, తన పోరాటానికి గుర్తింపుగా నోబెల్ శాంతి బహుమతిని కైలాష్ సత్యార్థి అందుకున్నారు. పిల్లలపై జరుగుతున్న దారుణాలకు అడ్డుకట్ట వేసి, దేశాన్ని చిన్నారులకు సురక్షితంగా మార్చాలని ఆయన కంకణం కట్టుకున్నారు. దీని కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చరిత్రలో విప్లవాన్ని తీసుకురావాలని ఆయన సంకల్పించారు. చిన్నారుల చిరునవ్వుల్ని చిదిమేయాలని చూసే కర్కోటకుల నుంచి పిల్లల్ని రక్షించి, వారికి ఒక సురక్షితమైన, స్వేచ్ఛాయుత సమాజాన్ని నిర్మించే మహాయజ్ఞాన్ని తలపోశారు. ఆ యజ్ఞం పేరు భారతయాత్ర. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు వినోద్‌కుమార్, మజర్ హుసేన్, యూత్ ఫర్ బెటర్ తెలంగాణ సంస్థలు నిజాం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఈవెంట్ లాంచ్ కార్యక్రమానికి కైలాష్ సత్యార్థి హాజరయ్యారు. భారత యాత్రలో అందరూ పాలుపంచుకోవాలని సత్యార్థి పిలుపునిచ్చారు. సత్యార్థి చేపట్టిన ఈ యాత్రకు మద్దతుగా, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న ప్రొఫెసర్ శాంతా సిన్హా, పలువురు నగర ప్రముఖులు ఈవెంట్ లాంచ్‌కు హాజరయ్యారు.



కైలాష్ సత్యార్థిని సన్మానిస్తున్న ఎంపీ వినోద్ కుమార్

సమాజ సేవను ప్యాషన్‌గా మారుస్తాం..

● జైళ్ల శాఖ డీజీ వినయ్‌కుమార్‌సింగ్

హుజూరాబాద్ టౌన్: సమాజ సేవ చేయడం గొప్ప అనే విధంగా సోషల్ సర్వీస్‌ను ప్యాషన్‌గా మారుస్తామని జైళ్ల శాఖ డీజీ, సిటిజన్ ఫోరం వ్యవస్థాపకులు వినయ్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం ఆయన హుజూరాబాద్‌లోని సబ్‌జైలును సందర్శించారు. జైలు ఆవరణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీజీ వినయ్ కుమార్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో సోషల్ సర్వీస్ చేసే వారిని తక్కువగా చూస్తున్నారన్నారు. డబ్బు సంపాదించడమే ధ్యేయం కాకుండా సోషల్ సర్వీస్ చేయడం ఒక ప్యాషన్‌గా మార్చేలా కృషి చేస్తానన్నారు. అంతకు ముందు కరీంనగర్ జిల్లా సిటిజన్ ఫోరం సభ్యుడు మొలుగు దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి దయాకర్ భార్య శివప్రియకు ఆర్థిక సహాయం అందజేశారు. దయాకర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ కేశవనాయుడు, జిల్లా సబ్‌జైలు అధికారి రాజమహేష్, వరంగల్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సంపత్‌కుమార్, జిల్లా జైలు సూపరింటెండెంట్ శివకుమార్, హుజూరాబాద్ సబ్ జైలు సూపరింటెండెంట్ ఉపేందర్, సిటిజన్ ఫోరం సభ్యు లు నాగేశ్వర్‌రావు, మంజులత, తహేర్‌పాషా, రేణుక, శకుంతల, స్వామిరెడ్డి, వెంకటేశ్వర్లు, అనురాధ, లక్ష్మి, శారద, అపర్ణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దయాకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న డీజీ

టీఆర్‌ఎస్‌లో వర్గ విభేదాలకు తావులేదు..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్: టీఆర్‌ఎస్‌లో వర్గ విభేదాలకు తావులేదు.. మాదంతా ఒకటే వర్గం.. అదీ సీఎం కేసీఆర్ వర్గం.. ఎమ్మెల్యే, మేయర్ వర్గపోరుతో 100 కోట్ల నిధులు కార్పొరేషన్‌కు రాకుండా మళ్లించారంటూ రాజకీయలబ్ధి పొందేందుకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుట్రచేశారు.. నాతో సహా ఎమ్మెల్సీ, మేయర్, పాలకవర్గం అందరి లక్ష్యం కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే... ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి పనులను చేపట్టి ప్రతిపక్షాలకు సరైన సమాధానాన్ని ఇస్తామని.. క రీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్, కార్పొరేటర్లు వై.సునీల్‌రావు, కర్ర లింగయ్య, నాయకుడు ఎడ్ల అశోక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులపై చర్చించి, అందులోని మూడు పనులు ఎస్సారార్ కళాశాలలో 5 కోట్ల రూపాయలతో నిర్మించతలపెట్టిన ఆడిటోరియం, రూ.5 కోట్లతో కళాభారతి నిర్మాణం, 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న హౌజింగ్‌బోర్డుకాలనీ పనులను రద్దు చేసి, వాటి స్థానంలో ఆర్‌అండ్‌బీ రోడ్లలో పైపులైను మార్పిడి పనులను చేసేందుకు సవరణ జీవో తీసుకువస్తామని చెప్పారు. మిగిలిన పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100 కోట్ల జీవోను 15 రోజుల్లో తీసుకువస్తామని చెప్పారు. మొదటి దశలో విడుదలైన 100 కోట్లతో ప్రధాన రహదారుల పనులను చేపట్టగా అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తిచేసేందుకు మరో 22 కోట్లు అవసరమని గుర్తించామని. వచ్చే 100 కోట్లలో వాటిని పూర్తి చేస్తామని అన్నారు. అలాగే మిగిలిన నిధులతో 50 డివిజన్లలోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి 40 నుంచి 50 కోట్లు కేటాయిస్తామని, హౌజింగ్‌బోర్డుకాలనీలో ప్రధాన రహదారుల అభివృద్ధికి 5 కోట్లు, స్వీపింగ్ మిషన్, వంటి సానిటేషన్ ఆధునిక పరికరాలకు 5 కోట్లు, నగరపాలక సంస్థ కార్యాలయ ఆధునీకరణ, కంప్యూటరీకరణకు 2 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 25 కోట్లతో యూజీడీ ఛాంబర్ల నిర్మాణాలు, మిషన్ భగీరథ పథకం పనులతోపాటు 200 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నగరంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లతో పాటు మట్టిరోడ్లన్నిటిని ఆరుమాసాల్లో టిప్‌టాప్‌గా మారుస్తామని అన్నారు.

జిల్లాలో వర్షపాతం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లాలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం సాయంత్రం వరకు 7.9 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. గంగాధర మండలంలో 22.4 మి.మీ. వర్షం కురవగా, కరీంనగర్‌లో 13.4, చొప్పదండిలో 8.3, జమ్మికుంటలో 8.2, వీణవంకలో 8, రామడుగులో 7.6, శంకరపట్నంలో 5.6, చిగురుమామిడిలో 5.2, మానకొండూర్‌లో 5.0, తిమ్మాపూర్‌లో 4.8, హుజూరాబాద్‌లో 3.4, సైదాపూర్‌లో 2.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ అర్బన్: కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షుడు కాసుగంటి లక్ష్మణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ప్రవీణ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఇంజనీరింగ్, డిగ్రీ వెలమ పేద విద్యార్థిని, విద్యార్థులకు, మెరిట్, తల్లిదండ్రిలేని వారికి ఈ స్కాలర్‌షిప్ అందించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ లోపు పద్మనాయక బాలికల వసతి గృహంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

'బీసీ బాలికల హాస్టల్స్‌ను మార్చాలి'

టవర్‌సర్కిల్: నగరంలోని జ్యోతినగర్‌లో ఉన్న బీసీ బాలికల కళాశాల స్థాయి రెండు హాస్టళ్లను వెంటనే మార్చాలని కలెక్టర్ ఆదేశించినా బీసీ సంక్షేమ అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోనగిరి మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సరిపడా గదులు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొన్నారు. వెంటనే బీసీ సంక్షేమ అధికారులు స్పందించి రెండు హాస్టళ్లను మార్చి, విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఉండే విధంగా సత్వరమే చొరవ చూపాలని కోరారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యవర్గం


జయరాంను సన్మానిస్తున్న సంఘం నేతలు

టవర్‌సర్కిల్: నగరంలోని ఉజ్వల పార్క్ వద్ద గల నాయీబ్రాహ్మణ సంఘ భవనంలో మంగళవారం సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య నూతనంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పగడాల జయరాం, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సదుర్ల ఇందు, ప్రధాన కార్యదర్శిగా దొమ్మాటి శారదలను ఎన్నుకున్నారు. వీరిని సంఘం గౌరవ అధ్యక్షుడు అవుదుర్తి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీరాముల రమేశ్, ముత్యాలహన్మంతు, లక్ష్మణ్; ఎం నాగయ్య, కంది శ్రీనివాస్, టి కుమార్, ఎన్ రాజేశ్; రాజయ్య, టి శ్రీనివాస్, జె సంపత్, అంబదాస్, వెంకటేశం, రాజు, రవీందర్, కుమారస్వామి, సతీష్; శంకర్ తదితరులు కార్యవర్గాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

తెలంగాణ జాగృతి జిల్లా కో-కన్వీనర్‌గా రమాదేవి



టవర్‌సర్కిల్: తెలంగాణ జాగృతి జిల్లా కో-కన్వీనర్‌గా మోదుంపుర గ్రామానికి చెందిన గర్రెపల్లి రమాదేవి ఎన్నికయ్యారు. మంగళవారం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్‌లో నియామకాలు

కరీంనగర్ కల్చరల్: సుభాష్‌నగర్‌లోని వీహెచ్‌పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్‌లో నూతన నియామకాలు జరిగాయి. భజరంగ్‌దళ్ నగర సహాయ ప్రముఖ్‌గా హరిరామకృష్ణ, నగర గోరక్షా సహాయ ప్రముఖ్‌గా సాయికుమార్, బద్దిపల్లి, బొమ్మకల్ గ్రామాల సహాయ ప్రముఖ్‌లుగా మహేందర్, సాయిచంద్, 30వ, 40వ డివిజన్ ప్రముఖ్‌లుగా సాయికుమార్, ధనుష్, సహాయ ప్రముఖ్‌గా సాయికిరణ్‌లను వీహెచ్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల రాజేందర్ రెడ్డి నియమించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ గోరక్షా ప్రముఖ్ వెంకన్న, భజరంగ్‌దళ్ విభాగ్ ప్రముఖ్ ఎ రవీందర్, నగర కార్యదర్శి టి రవీందర్ పాల్గొన్నారు.

వినాయక సన్నిధిలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

కరీంనగర్ కల్చరల్: నగరంలోని 13వ డివిజన్ సవరన్‌స్ట్రీట్‌లోని సంజీవయ్య మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ సరిళ్ల రాజకుమారి ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో బత్తుల శ్రీధర్, సవల్ల శ్రీనివాస్, ఈగల నవీన్, గంటల శైలేందర్, మ్యాదరి శ్రీనివాస్, సుంకె దేవకిషన్, బత్తుల శారద, సవల్ల స్వరూప, త్రివేణి, మంజుల, ఎడ్ల భూంరాజ్, ఎడ్ల ధనరాజ్, ఈగల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు పీఆర్‌టీయూటీఎస్ మద్దతు

కరీంనగర్ టౌన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1న నిర్వహించతలపెట్టిన సామూహిక సెలవుకు పీఆర్‌టీయూటీఎస్ సంఘం సంపూర్ణ మద్దతు నిస్తుందని ఆ సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జాలి మహేందర్‌రెడ్డి, ఎం.తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సుభాష్‌నగర్: బేడ బుడిగ జంగాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర అణగారిన 57 ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా వద్దకు ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేరుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అర్హులందరికీ మూడెకరాల వ్యవసాయ భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడారు. చింతల మల్లికార్జున్ మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలన్నారు. కళాకారులకు పింఛన్ అందజేయాలని, ఎస్సీ ఉపకులాలకు షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గిత్త మల్లేశం, ఉపాధ్యక్షుడు వానరాసి ఎల్లస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల రము, కార్యదర్శి విభూది రాము, ఉపాధ్యక్షుడు సదుల వెంకటస్వామి, హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మోటం రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

'నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి'

గణేశ్‌నగర్: కరీంనగర్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీసీ వసతిగృహాల విద్యార్థులకు నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టి టెండర్ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్రబీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేశ్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బాలుర, బాలికల పాఠశాల స్థాయి వసతి గృహాలకు సరుకులు నాణ్యతలేనివి సరఫరా చేసిన కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం ఆ వసతి గృహాలకు సరఫరాను మాత్రమే తప్పించి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. ఆ కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఆ సంస్థను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా, రాస్తారోకోలు నిర్వహించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరి సురేష్, నాయకులు సాయి, హర్ష, హరీష్, కిరణ్, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్ వాడకంపై నిషేధం విధించాలి

టవర్‌సర్కిల్: పిల్లల సున్నితమైన మెదడును కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్స్‌తో దెబ్బతీయవద్దని, తొమ్మిదేళ్లలోపు పిల్లలకు కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్స్‌ను వాడకుండా నిషేధం విధించాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ కరీం అన్నారు. మంగళవారం నగరంలోని మైండ్‌కేర్ సూకలాజికల్ కౌన్సిలింగ్ కేంద్రంలో చైల్డ్ కేర్‌సైకాలజీ, పిల్లల మానసిక రుగ్మతలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కంప్యూటర్, ఫోన్ వాడకంతో ఇతర విషయాలపై పిల్లల ఏకాగ్రతను దెబ్బతీస్తుందని, సహజసిద్ధమైన భావాజాలానికి ప్రతిబంధకంగా మారుతుందన్నారు. చిన్నతనంలో కంప్యూటర్లకు అతుక్కుపోయే పిల్లల్లో అనేక అవలక్షణాలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో సంఘం చీఫ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై విజయ్‌కుమార్, కార్యవర్గసభ్యులు ఏ మనోహర్‌రావు, ఏ సుధాకర్ రెడ్డి, డి శ్రీనివాస్, టి ప్రకాశ్‌రావు, సమీనా యాస్మీన్, బి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ స్థాయి వరకు పార్టీ నిర్మాణం చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

సుభాష్‌నగర్: బూత్ కమిటీ స్థాయి వరకు పార్టీ నిర్మాణం చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దేవుళ్ల గంగాధర్ అన్నారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డీఏ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, దళితులు, ముస్లిం, మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. 2019లో బీఎస్పీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదుర్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శి మాతంగి అశోక్, జోన్ నాయకురాలు ఎన్ అర్చన, రాష్ట్ర కార్యదర్శులు అంకని భాను, మల్యాల రమేశ్, గజ్జెల కనయ్య, వరికిల్ల మల్లేశం, జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి రాజేందర్, చందనగిరి గోపాల్, చిర్ర శంకర్, నిషాని రాంచంద్రం, మంద బాలయ్య, నల్లాల రాజేందర్, నరేష్, మంద మధు పాల్గొన్నారు.

ఏఐఎస్‌బీ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

● ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి

గణేశ్‌నగర్: సెప్టెంబర్ 7, 8, 9వ తేదీల్లో పశ్చిమ బెంగాల్‌లో మధ్యమ్ గ్రామ్ జిల్లాలో జర గనున్న ఏఐఎస్‌బీ జాతీయ మహాసభలను విజ యవంతం చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవా రం తెలంగాణ చౌక్‌లో ఏఐఎస్‌బీ జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమబెంగా ల్‌లోని మధ్యమ్‌గ్రామ్ జిల్లాలో నిర్వహించనున్న జాతీయ మహాసభలకు రాష్ట్రం నుంచి 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు అతికం రాజశేఖర్, కూకట్ల సాయితేజ, బద్దం ప్రవీణ్ రెడ్డి, బండి సందీప్‌శర్మ, గుర్రం వెంకటేష్, ఉప్పులేటి రాజు, కొలుపుల కార్తీక్, ఆవుల మల్లేష్ పాల్గొన్నారు.

3న బ్రాహ్మణ సదస్సు

సుభాష్‌నగర్: తెలంగాణ నియోగి(పట్వారి, వతన్‌దారి, కరణం) బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ జిల్లాల కార్యాచరణ సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా బాధ్యులు గూడూరి రంగారావు, పురం ప్రేమ్‌చందర్ రావు, రాష్ట్ర నాయకుడు పామరాజు రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ప్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను బ్రాహ్మణ కార్పొరేషన్‌గా మార్చాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎస్ సంపత్ కుమార్, బి నిరంజన్‌రావు, జీవీ దిలీప్ కిషన్‌రావు, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలి

గణేశ్‌నగర్: శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి మెంచు సందీప్ కోరారు. మంగళవారం శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని, లేనిపక్షంలో యూనివర్సిటీ విద్యార్థులు ఉద్య మాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. కార్యక్ర మాల్లో మహేశ్, రాజు, శ్రీనివాస్, శేఖర్, పాల్గొన్నారు.

కరీంనగర్ టౌన్: శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్స్‌లర్‌ను నియమించాలని నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. రెగ్యులర్ వీసీ లేక ఇన్‌చార్జిలతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని ఆరోపించారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన టీఎన్ఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అమ్మ వెంకటేశ్ యాదవ్, నాయకులు సాయికృష్ణ, శివ, సంతోష్, రాకేశ్ పాల్గొన్నారు.

'డప్పు, వాయిద్య కళాకారులకు వసతి ఏర్పాటు చేయాలి'

సుభాష్‌నగర్: వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే డప్పు, వాయిద్య కళాకారులకు తగిన వసతి కల్పించాలని తెలంగాణ బహుజన సేనా అసోసియేషన్ కరీంనగర్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొర్రె సంపత్ కుమార్ కోరారు. మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కలెక్టర్ చొరవ తీసుకొని కళాకారుల కోసం కోసం ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చందు, అజయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

సాదాబైనామాల కోసం లక్ష దరఖాస్తులు

● గ్రామాల వారిగా నిరుపేదల జాబితా సిద్ధం చేయాలి ● కార్యకర్తలకు పిలుపునిచ్చిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

జమ్మికుంట: సాదాబైనామాల కోసం లక్ష దరఖాస్తులు వస్తే ఇప్పటి వరకు కనీసం 10శాతం కూడా పూర్తి చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాదాబైనామాల ప్రక్రియ వేగవంతం చేయాలంటూ బీజేపీ మండల అధ్యక్షులు గూడెపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒక్క రోజు దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన తహసీల్దార్ బావుసింగ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాదాబైనామాలు 90శాతం పెండింగ్‌లో ఉంటే ప్రభుత్వం పెట్టుబడుల కోసం ఇచ్చే డబ్బులు అర్హులైన రైతులకు ఏ విధంగా అందుతాయని ప్రశ్నించారు. ఈ విషయంపై దశల వారిగా బీజేపీ నిరసన కార్యక్రమాలతో పాటు ఆయా మండలాల్లోని తహసీల్దార్లకు వినతి పత్రాలు సైతం అందజేశామన్నారు. సాదాబైనామాలు పూర్తి చేసే వరకు రైతుల పక్షాన బీజేపీ పోరాడుతుందన్నారు. గ్రామంలో 40మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తే, అర్హులైన మిగితా వందల మంది పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చిగురుమామిడి మండలంలో 40మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశారని, మిగతా 150మంది అర్హులతో ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎరబెల్లి సంపత్‌రావు, మండలాధ్యక్షులు గూడెపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు


ఒక్క రోజు దీక్షలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

మైండ్ మేనేజ్‌మెంట్‌పై వివేకావర్ధిని విద్యార్థులకు వర్క్‌షాప్

హుజూరాబాద్ టౌన్: మైండ్ మేనేజ్‌మెంట్‌పై పట్టణంలోని వివేకావర్ధిని మోడల్ హైస్కూల్ విద్యార్థులకు ప్రముఖ శిక్షకుడు, వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ వేణుకుమార్ విద్యార్థులకు స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో రెండు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు సమయ పాలన, చదువులో నైపుణ్యాలు, జ్ఞాపకశక్తి మెళకువలు, వేగంగా చదవడం, లాంగ్ అన్సర్స్ గుర్తించుకోవడం, తదితర అంశాలపై 6-10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాడిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు సమగ్ర విజ్ఞానాన్ని అందించేందుకు, కాంపిటిషన్స్, గేమ్స్, రీడింగ్, రైటింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్కిల్ ట్రైనర్, కాలిగ్రాఫర్ అశోక్‌సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

పేద నాయిబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య

ఇల్లందకుంట: ఆర్థికంగా వెనుకబడిన పేద నాయి బ్రాహ్మణులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీరామసాయి వృద్ధాశ్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50సంవత్సరాలు నిండిన నాయి బ్రాహ్మణునికి రూ.2వేల పింఛన్ ఇవ్వాలని, ప్రతి మండల కేంద్రానికి నాయి బ్రాహ్మణ కమిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని పేద నాయి బ్రాహ్మణ విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలను నిర్మించాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, మండల నాయకులు కొత్తగట్టు సంపత్, మురహరి అర్జున్, జంపాల రితేష్, మురాహరి శంకర్, మురహరి రాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లి ఎంపీటీసీ బైరి రాజు తండ్రి బైరి వెంకటనర్సు సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం మాజీ ఎమ్మె ల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వెన్నంపల్లికి చేరుకొని ఆయన భౌతికకాయానికి నివా ళులర్పించి వారి కు టుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పల్లేని రవీందర్‌రావు, జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, ఊసకోయిల రాఘవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపెల్లి కిష్టయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు. టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి బైరి వెంకటనర్సు భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.


నివాళులర్పిస్తున్న ప్రవీణ్‌రెడ్డి

డ్రగ్స్ వాడకంతో నాడీ వ్యవస్థ దెబ్బ తింటుంది

జమ్మికుంట: డ్రగ్స్ వాడకం వల్ల మానవ శరీరంలోని నాడి వ్యవస్థ దెబ్బతిని, ప్రవర్తనలో అనేక మార్పులు కలుగుతాయని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జాన్ రాబర్ట్ అన్నారు. మంగళవారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు ముందు ని ర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దబ్బెట విజయ-రవీందర్, చైర్మన్ బి ప్రభాకర్, డైరెక్టర్లు ఏ శ్రీనివాస్, కె విజేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

పంచాయతీ నిర్వహించిన పెద్ద మనుషులు అరెస్టు

వీణవంక: మండల కేంద్రంలో ఇటీవల ఓ వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందని కమిండ్ల ప్రసాద్ అత్యాచార యత్నం చేయబోగా వృద్ధురాలు కేకలు వేయడంతో అక్కడ్నుంచి తప్పించుకున్న ఘటనలో విషయం బయటికి రాకుండా గ్రామంలోని కొంతమంది పెద్ద మనుషులు పంచాయతీ నిర్వహించారు. విషయం బయటికి రావడంతో పోలీసులు వృద్ధురాలి ఫిర్యాదుతో నిందితుడిపై, పెద్ద మనుషులపై కేసు నమోదు చేశారు. మంగళవారం పెద్ద మనుషులను అరెస్టు చేసి రిమాండ్ చూపారు. అరెస్టయిన వారిలో ఫోరం పెద్ద రాజయ్య, ఓరెం శ్రీనివాస్, ఓరెం రాజయ్య, ఓరెం ప్రభాకర్, ఓరెం భాస్కర్, బోగం ప్రేమయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిచినట్లు ఎస్ దామోదర్‌రెడ్డి తెలిపారు.

రక్తంతో మంత్రి ఈటలకు ముజాహిద్ లేఖ

హుజూరాబాద్: గత చరిత్రలో ఎన్నడు లేని విధంగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని మంత్రి ఈటల రాజేందర్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ తన రక్తంతో మంత్రి ఈటల రాజేందర్‌ను అభినందిస్తూ లేఖ రాశారు. ఈ మేరకు ఆ లేఖలో కోట్లాది రూపాయలతో హుజూరాబాద్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. సంక్షేమంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మంత్రి తనవంతు బాధ్యతను నెరవేరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఎవరికి ఏ అపద వచ్చిన తానున్నానని దీమాను కలిగిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ధర్నా

హుజూరాబాద్ టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థుల ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు కళాశాలల నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధిస్తే విద్యా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14లక్షల మంది విద్యార్థులు ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్, డిగ్రీ, వివిధ వృత్తి విద్యలను అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ దాదాపు రూ. 2వేల కోట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ప్రైవేట్ విద్యా సంస్థలు వేధిస్తున్నాయన్నారు. ఇకనైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే పీడీఎస్ యూ తరుపున పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు తోకల మహేష్, బత్తుల అనిల్, బండారి భరత్, నిమ్మల రంజిత్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, రమేష్, సాయి, శ్రావణ్, రమ్య, జ్యోతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

హుజూరాబాద్ టౌన్: హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్టీసీ తెలంగాణ మంజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు గేటు ధర్నా ని ర్వహించారు. ఈ సందర్భంగా డిపో సెక్రటరీ ఉపేందర్ మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా డిపో అభివృద్ధికి పాతుపడుతున్నప్పటికి తమకు తెలియకుండానే డ్యూటీలను మారుస్తూ ఎజెండాలపై హామీలు ఇస్తూ వాటిని అమలు పరచకుండా కాలయాపన చేసి డిపో నష్టాలకు కారణమవుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్మికులు పీఎల్‌రావు, భద్రయ్య, ఎస్ కిశోర్, ఎం రమేష్, కేపరెడ్డి, ఏ కేస్వామి, తాళ్లపల్లి శ్రీనివాస్, అశోక్‌బాబు, కేసీ పాని, అబ్రహం, సమ్మయ్య, పీటీరెడ్డి, వీవీఆర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ మైనార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడిగా ఫయాజ్

హుజూరాబాద్: టీడీపీ మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడిగా ఎస్కే ఫయాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం టీడీపీ పట్టణ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఫయాజ్‌ను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఖాజాను ఎన్నుకున్నారు. సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షుడు ఎండీ గౌసోద్దిన్, ప్రధాన కార్యదర్శి రామగిరి అంకూస్, హుస్సేన్‌ఖాన్, రాజ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, శరత్‌బాబు, రఘు, రషీద్, రియాజ్, యాకుబ్ ఉన్నారు.

మేయర్, కమిషనర్ చొరవతో డీఈవో కార్యాలయానికి చేరిన సర్టిఫికెట్లు

కరీంనగర్ టౌన్: నగరంలో ఎన్‌పీఆర్-2015 ప్రకారం సర్వే నిర్వహించిన ఉపాధ్యాయుల డ్యూటీ సర్టిఫికెట్లు నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, కమిషనర్ కె.శశాంకల చొరవతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి చేరాయని పీఆర్‌టీయుటీఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.మనోహర్‌రెడ్డి, ఎం.ఎ.రవూఫ్ అమ్జద్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్‌రెడ్డి మేయర్, కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడంతో వారు చొరవ తీసుకొని సర్టిఫికెట్లు ఇప్పించినందుకు సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

కరీంనగర్ స్పోర్ట్స్: మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని నగరంలోని పలు సంస్థల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఆయా సంస్థల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

● వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో..

మెహర్‌నగర్‌లో వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాయిస్ ఆనంద్, ఇంచార్జి జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

● బ్లూబెల్స్‌లో..

స్థానిక హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలతో సత్కరించారు. కరస్పాండెంట్ జంగ సునీత నోహర్ రెడ్డి క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

● సాయి మానేరులో..

మంకమ్మతోట సాయి మానేరు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారు అనంతరెడ్డి, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కడారు సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సీపీ జాన్సన్, పీఈటీలు సి మహేందర్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న మేయర్, తదితరులు

క్రీడా దినోత్సవంపై కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్: ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంపై చామనపెల్లి జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు ఎవైరాగ్యం ప్రభాకర్ రూపొందించిన కరపత్రాన్ని మంగళవారం అంబేద్కర్ స్టేడియంలో మేయర్ రవీందర్‌సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను మేయర్ అభినందంచారు. కార్యక్రమంలో పలువురు క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

22 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా

కరీంనగర్ క్రైం: మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో 22 మందికి మంగళవారం కరీంనగర్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్(స్పెషల్ మొబైల్ కోర్టు)(పీసీఆర్) ఎం రాజు జైలుశిక్ష, జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చారు. సీపీ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణ, రూరల్, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. పట్టుబడిన వారిలో కరీంనగర్‌లోని దోబివాడకు చెందిన వొడ్డ కోటయ్యకు మూడు రోజుల జైలుశిక్ష, జరిమానా, మిగతా 20 మందికి 51,500 రూపాయల జరిమానా విధించారు. కరీంనగర్ అడిషనల్ పీడీఎం కోర్టు మెజిస్ట్రేట్ ఎ ప్రదీప్ మద్యం సేవించి పట్టుబడిన ఒకరికి ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించారు.

సీపీఎస్ రద్దుకు పండిత పరిషత్ మద్దతు

కరీంనగర్‌టౌన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి తెలిపారు. మంగళవారం నగరంలో ఏర్పాటుచేసిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లాశాఖ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి, బాల్‌రెడ్డిలు మాట్లాడారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైరాగ్యం ప్రభాకర్, ఎండి. ఫాజిల్, జియంగార్, దాసరి తిరుపతయ్య, జహంగీర్, లక్ష్మి, శారద, రేణుక, జె.సారంగం, ఎ.మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● సీపీఎస్‌కు టీపీఎస్‌హెచ్‌ఎంఏ, టీపీయూఎస్ సంఘాల సంఘీభావం

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సెప్టెంబర్ 1న సిపిఎస్‌ను నిరసిస్తూ తలపెట్టిన విద్రోహదినంగా పాటించే ఉద్యమానికి తెలంగాణ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు నిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్యాం సుందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు కొండ్ల సుభాష్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంబటి వేణుకుమార్, వీరమల్ల రమణారావులు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ధర్నా కార్యక్రమంలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలు, టీపీయుఎస్ బాధ్యులు, సభ్యులు సెలవుపెట్టి పాల్గొనాలని కోరారు.

'పోస్టుకార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలి'

కరీంనగర్ రూరల్: భాషా పండితులు పోస్టు కార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జిల్లా ప్రధాన కార్యదర్శి వైరాగ్యం ప్రభాకర్ కోరారు. మంగళవారం మండలంలోని చామనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో భాషా పండితుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత శాసనమండలి ఎన్నికల ముందు విడుదల చేసిన జీవో 17, 18లను ఇంత వరకు అమలు చేయకపోవడం శోచనీయమని ఇప్పటికైనా ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను అమలు చేయాలని కోరారు. ప్రత్యేకంగా డిగ్రీ స్థాయిలో చదివిన వారినే డీఎస్సీ ద్వారా ఎంపికచేసి భాషా పండితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం రవీందర్, ఆంజనేయులు, ఎండీ అర్షద్, బాలకిషన్‌రావు, అనంతాచార్యులు, చొక్కయ్య, రేణుకాదేవి, హేమలత, ఫాతిమా, జలజ, సుజాత, లక్ష్మి, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌వాది జేబీ రాజుకు సన్మానం

టవర్‌సర్కిల్: ప్రముఖ అంబేద్కర్‌వాది జేబీ రాజు కరీంనగర్‌కు విచ్చేసిన సందర్భంగా మంగళవారం మైత్రి హోటల్‌లో న్యాయవాది సుంకె దేవకిషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవ కిషన్ మాట్లాడుతూ జేబీ రాజు ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 10 వేల ఉపన్యాసాలు అంబేద్కర్‌పై ఇచ్చారన్నారు. 2016 సంవత్సరంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 14 గంటలు ఉపన్యసించారన్నారు. దీంతో ఇది గిన్నీస్ రికార్డుగా నమోదయిందన్నారు. కార్యక్రమంలో మంత్రి లక్ష్మీనారాయణ, ఎస్ సుధాకర్, కె అంజయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పీఆర్‌లో క్రీడాదినోత్సవం

కరీంనగర్ రూరల్: మండలంలోని నగునూర్ గ్రామ శివారులోని ఎస్‌పీఆర్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాల ఆవరణలో వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించి బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం పాఠశాల ఎండీబీ ఉపేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ యాకయ్య, డాక్టర్ విజయ మోహన్ రెడ్డి, పీఆర్ రాజేందర్, శ్యాంసుందర్, ప్రశాంత్, ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ సాహు, తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల అందజేత

కరీంనగర్ రూరల్: క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని నగునూర్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం చెన్నాడి హాస్పిటల్ అధినేత డాక్టర్ అమిత్‌రావు 5 వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆచార్య ప్రద్యుమ్న, పీఈటీ కృష్ణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా టీకాలను తప్పని సరిగా వేయించుకోవాలి

కొత్తపల్లి: గ్రామంలోని పిల్లలందరికి రుబెల్లా టీకాలు వేయించాలని మండలంలోని మల్కాపూర్ గ్రామ సర్పంచ్ కాసారపు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం గ్రామంలో రుబెల్లా టీకాల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొమ్మ ఈశ్వర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్, శంకర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడికి ఘనమైన పూజలు



వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కరీంనగర్ కల్చరల్: విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల వద్ద పూజలు ఊపందుకున్నాయి. కోతిరాంపూర్‌లోని వినాయక మండపం ఆగమ శాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచార్యస్వామి ఆధ్వర్యంలో ఫలరసపంచామృత అభిషేకాలు, అష్టోత్తర, అన్నపూజలు జరిపారు. ఆదర్శయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్స్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. భగత్‌నగర్ పెద్దమ్మగుడి వద్ద అనన్య అపార్ట్‌మెంట్‌లో నమిలకొండ రమణాచార్యస్వామి ఆధ్వర్యంలో గణపతికి అభిషేకాలు, సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. అపార్ట్‌మెంట్ నిర్వాహకులు అన్నదానం చేశారు. భగత్‌నగర్‌లో భగవతి స్కూల్ వద్ద వినాయక మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వావిలాల నాగరాణి భాగతారిణి చెప్పిన హరికథ ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ వై సునీల్ రావు, మరో కార్పొరేటర్ వై అపర్ణ భాగవతారాణిని ఘనంగా సన్మానించారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు చెరువుల పరిశీలన

కొత్తపల్లి: వినాయక నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా మండలంలోని కొత్తపల్లి, చింతకుంట గ్రామాల్లో మున్సిపల్ కమీషనర్ శశాంక, ఆర్‌డీవో రాజాగౌడ్‌లు పర్యటించారు. వచ్చేనెల 3వ తేదీన నిమజ్జన ఏర్పాట్లలో కొత్తపల్లి గ్రామంలోని చెరువును, చింతకుంట గ్రామంలోని ఎస్‌ఆర్‌ఎస్‌పి కెనాల్‌ను పరిశీలించారు. చెరువులో నీరు లేక పోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి ఉన్నతాధికారులకు విన్నవించనున్నట్లు తెలిపారు. వారి వెంట ఎంపీపీ వాసాల రమేష్, సర్పంచ్ అంబికాదేవి, ఉప సర్పంచ్ ఎర్రం కనకారెడ్డి, రూరల్ సీఐ శశిధర్‌రెడ్డి, తహశీల్దార్ జయచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.



చెరువును పరిశీలిస్తున్న కమీషనర్, ఆర్‌డీవో

విద్యార్థులకు త్రీఆర్‌ఎస్‌పై అవగాహన కల్పించాలి

● వరంగల్ ఆర్‌జేడీ శ్రీనివాస చారి

కొత్తపల్లి: విద్యార్థులకు 60రోజుల్లో లెప్ (త్రీ ఆర్‌ఎస్)పై అవగాహన కల్పించాలని వరంగల్ ఆర్‌జేడీ శ్రీనివాసచారి సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లెప్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. దీనిని విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ఒక వరంలా భావించి విజయవంతం చేయాల్సిన అవసరం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, యంఈవో చొక్కారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంపతి కుమారి, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రెటరి పరశురాములు, ఆర్‌పిలు వేణుగోపాల చారి, కరుణాకర్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్‌జేడీ శ్రీనివాసచారి

తెలంగాణ జాగృతి కన్వీనర్‌గా రవీందర్ రెడ్డి



కరీంనగర్ రూరల్: తెలంగాణ జాగృతి కరీం నగర్ జిల్లా రైతు విభాగం కన్వీనర్‌గా మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామ వార్డు సభ్యులు కర్ర రవీందర్ రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే లక్ష్యం

● రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు

తిమ్మాపూర్: వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంగా కరీంనగర్ డెయిరీ పనిచేస్తుందని రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు స్పష్టం చేశారు. మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలోని కరీంనగర్ డెయిరీ యూనిట్‌లో పాల ఉత్పత్తిదారుల పిల్లలకు స్కాలర్‌షిపులు, ఆమ్ ఆద్మీ యోజన పథకం కింద రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పరిధిలో ఆమ్ ఆద్మీ బీమా యోజన కింద 60 సంవత్సరాల్లోపు తమ పాల ఉత్పత్తిదారులు సహజ మరణానికి రూ. 50 వేలు, ప్రమాదశాత్తు మరణిస్తే లక్ష రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. 2016-17 సంవత్సరం కింద నుస్తులాపూర్ యూనిట్ కింద పాల ఉత్పత్తిదారుల పిల్లలకు 254 మందికి 2,03,200 రూపాయల స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశామన్నారు. 11 మంది పాల ఉత్పత్తిదారులు మరణించగా వారి కుటుంబాలకు 6 లక్షల రూపాయలు ఇచ్చామని తెలిపారు.


మాట్లాడుతున్న కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జిల్లా వ్యాప్తంగా 3,800 మంది విద్యార్థులకు స్కాలర్‌షిపలు ఇచ్చామని వెల్లడించారు. దాదాపు 70 లక్షల రూపాయలు రైతులకు అందించామని చెప్పారు. ప్రతి సంవత్సరం పాల ఉత్పత్తిదారుల కుటుంబాల పెళ్లిళ్లకు పుస్తెలు, మట్టెలు ఇచ్చే కార్యక్రమం కూడా చేస్తున్నామని తెలిపారు. చనిపోయిన పాల ఉత్పత్తిదారుల దహన సంస్కారాలకు 3 వేల రూపాయలు ఇచ్చేదని, ఈ సంవత్సరం 4 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. పశువులు చనిపోతే ఐదు నుంచి ఏడు వేల వరకు ఆర్థిక సహాయంతోపాటు పశువులను కొనుగోలు చేసుకొనుడానికి లోన్ సౌకర్యం కల్పించామన్నారు. పశువుల ఆరోగ్యం విషయంలో ఎమర్జెన్సీ కింద నాలుగు అంబులెన్సులతోపాటు ఒక వెటర్నరీ అసిస్టెంట్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. కరీంనగర్ డెయిరీకి సంబంధించి 20 వేల లీటర్ల పాలు ప్రస్తుతం హైదరాబాద్‌లో కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఆమ్ ఆద్మీ యోజన కింద చెక్కులను రాజేశ్వర్‌రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్లు రాజిరెడ్డి, ప్రభాకర్‌రావు, మేనేజింగ్ డైరెక్టర్ పి శంకర్ రెడ్డి, పాల ఉత్పత్తిదారులు, కరీంనగర్ డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజేఏసీ ఎల్ఎండీ యూనిట్

తిమ్మాపూర్: మండలంలోని ఎల్ఎండీ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీజేఏసీ ఎల్ఎండీ యూనిట్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షుడు మామిడి రమేశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాస్తున్నాయన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని ఎల్ఎండీ కాలనీ నుంచి ఉద్యోగులందరూ కరీంనగర్‌లోని టీఎన్‌జీవో భవనానికి, అక్కడి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పోలు కిషణ్, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు వి అమరేందర్ రెడ్డి, గూడ రాఘవరెడ్డి, ప్రసాద్ రెడ్డి, బుర్ర రాజయ్య, జి రమేశ్ పాల్గొన్నారు.

గన్నేరువరం: కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం రద్దు కోసం సెప్టెబర్ 1న కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల చీకటి దినంలో ప్రతి ఉద్యోగితోపాటు పెన్షన్ పొందేవారు పాల్గొనాలని సీపీఎస్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ మంగళవారం పిలుపునిచ్చారు. మండలంలోని గుండ్లపల్లి స్టేజి వద్ద ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు పొన్నం వనిత, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, బీవీ ప్రవీణ్ కుమార్, రవి, కాళిదాసు, శివకుమార్, సతీష్, మల్లేశం, బీటీఎం, ప్రధాన కార్యదర్శి, శంకరయ్య పాల్గొన్నారు.



సీపీఎస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భాస్కర్

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్

శంకరపట్నం: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని హుజూరాబాధ్ రూరల్ సీఐ రవికుమార్ గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో నిర్వాహకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం నిబంధనలను పాటించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. రాత్రివేళల్లో మండపాల వద్ద భక్తులు కాపలాగా ఉండాలన్నారు. సమయపాలన పాటించడమే కాకుండా ఇరుగుపొరుగు వారికి ఎలాంటి అంతరాయం కల్పించరాదని సూచించారు. ప్రేమానురాగాలకు ఈ ఉత్సవాలు నిదర్శనంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో ఉత్సవ కమిటీలు కీలకపాత్ర పోషించి శాంతియుతంగా నిర్వహించుటకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పలు గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవికుమార్

శ్రీచైతన్యలో ప్రాంగణ నియామకాలు



మాట్లాడుతున్న వివో జనరల్ మేనేజర్ ల్యూకస్

తిమ్మాపూర్: మండలంలోని శ్రీచైతన్య కళాశాలలో వివో కంపెనీకి సంబంధించి ప్రాంగణ నియామకాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి వివో కంపెనీ జనరల్ మేనేజర్ ల్యూకస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్హతలతో పాటు అవసరమైన నైపుణ్యాలు ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. మేనేజ్‌మెంట్ పాఠ్యాంశాలతో పాటు ఆశావాహదృక్పథం, వ్యక్తిత్వ వికాసం, సంభాషణా చాతుర్యం, సాంకేతిక నైపుణ్యాలు గల వారికి రెండు నుంచి ఐదు లక్షల వార్షి వేతనంతో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని, కానీ వాటికి కావాల్సిన నైపుణ్యాలు గల యువత తక్కువగా ఉన్నారన్నారు. పోటీ పరీక్షల్లో దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ అన్ని నైపుణ్యాలతో సర్వసన్నద్ధంగా ఉన్నవారి సంఖ్య తక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వివో కంపెనీ డీజీఎం షరిఫ్, హెచ్ఆర్ మేనేజర్ జహేద్‌ఖాన్, ట్రైనర్ ముజఫర్‌తో పాటు ప్రిన్సిపాల్ నీలిమా, సమన్వయకర్త రాంనరేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ

తిమ్మాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు రెవెన్యూ రికార్డులను శుద్ధీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రేణికుంట, మొగిలిపాలెం, నుస్తులాపూర్ గ్రామాల్లో రైతులతో కలిసి రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించారు. ప్రతి గ్రామంలో రైతుల భూమి రికార్డు పరంగా సరిగా ఉందా అని పరిశీలించారు. రైతుల వద్ద ఉన్న డాక్యుమెంట్ల కంప్యూటరీకరణ, ఆన్‌లైన్‌లో నమోదయ్యాయో అని పరిశీలించి రికార్డు చేసుకున్నారు. ప్రభుత్వ భూములు రికార్డుల పరంగా సక్రమంగా ఉన్నాయో పరిశీలించి రైతులకు తగిన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, వీఆర్‌వోలు, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

చెరువు కట్టపై ముళ్ల చెట్లు తొలగించాలి

మానకొండూర్: మానకొండూర్‌లోని పెద్ద చెరువు కట్టపై ఉన్న ముళ్ల చెట్లను తొలగించాలని గణేశ్ భక్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. సెప్టెంబర్ 3న పెద్ద చెరువులో కరీంనగర్‌కు చెందిన వందలాది విగ్రహాలతో పాటు, మండలంలోని విగ్రహాలను ని మజ్జనం చేస్తారు. 22 ఏళ్లుగా జిల్లా అధికారులు, కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిమజ్జన ఏర్పాట్లు చేస్తుంటారు. ఎల్‌యండీ నుంచి కాకతీయ కెనాల్ ద్వారా చెరువులో నీటిని నింపేవారు. విఠలేశ్వరస్వామి ఆలయం నుంచి హన్మాన్ దేవాలయం వరకు కట్టకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించి, భారికేడ్లను ఏర్పాటు చేస్తుండేవారు. కట్టపై బురద లేకుండా క్రషర్ దుమ్మును చల్లి, మంచినీరు, విద్యుత్ సరఫరా ఏర్పాటు పనుల జరుగుతుండేవి. నవరాత్రోత్సవాలు ప్రారంభమై ఐదు రోజులు కావస్తున్నా కట్టపై అధికారులు ఏర్పాట్లను చేపట్టక పోవడంతో గణేశ్ భక్తులు అయోమయానికి గురవుతున్నారు. ప్రతి రోజు జిల్లా అధికారులు కట్టను చూసి వెళుతున్నారే తప్ప ఏర్పాట్లపై శ్రద్ధ చూపడం లేదని భక్తులు ఆగ్రహం వక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిమజ్జన ఏర్పాట్లను మొదలు పెట్టాలని భక్తులు కోరుతున్నారు.


ముళ్ల పొదలతో పెద్ద చెరువు కట్ట

నాలుగు గ్రామాల సర్పంచ్‌లకు నోటీసులు

మానకొండూర్: మండలంలోని చెంజర్ల, గట్టుదుద్దెనపల్లి, లక్ష్మీపూర్, ముంజంపల్లి గ్రామాల సర్పంచ్‌లకు నోటీసులు జారీ చేసినట్లు స్థానిక ఏఈ జనార్ధన్ మంగళవారం తెలిపారు. ఆరు నెలల క్రితం గ్రామపంచాయితీ భవన నిర్మాణాలకు గానూ ఒక్కో గ్రామానికి రూ.13 లక్షల నిధులు ఉపాధిహామీ పథకం కింద మంజూరయినట్లు తెలిపారు. ఇప్పటికీ పనులు ప్రారంభించక పోవడంతో కమిషనర్ పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ లేఖ నెంబర్ 2696/, ఈజీఎస్/, ఏఈఈ/, పీఈ/, 2017 ద్వారా నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పట్టించుకోకపోతే నోటీసులు అందిన వారం తర్వాత గ్రామాల్లోని వీవోల ద్వారా గ్రామపంచాయితీ భవనాలను నిర్మించాలని నోటీసులో పేర్కొన్నట్లు తెలిపారు.

గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

చిగురుమామిడి: ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లకు సంబందించిన లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా నిర్వహించాలని మంగళవారం సీపీఐ, బీఎస్పీ, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఖాజామోయినోద్దిన్‌కు వినతి పత్రం సమర్పించారు. లబ్దిదారుల ఎంపికలో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు ఎనగందుల రాజయ్య, బోయిని బాబు, మంద శ్రీనివాస్, బోయిని మనోజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పాఠశాల ఎదుట ధర్నా

శంకరపట్నం: కేశవపట్నం పాఠశాల ఎదుట మంగళవారం ఉపసర్పంచ్ బొంగోని కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులు ధర్నా నిర్వహించారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించడానికి అనుమతిని నిరాకరించినందకుగానూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

13 గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి

మానకొండూర్: గత ప్రభుత్వ హయాంలో మంజూరయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సర్వే పూర్తయినట్లు ఏఈ జనార్ధన్ తెలిపారు. మండలంలోని 22 గ్రామాల్లో 320 మంది లబ్ధిదారులుండగా 13 గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లపై సర్వే చేశామని తెలిపారు. దేవంపల్లిలో 4, ఈదులగట్టెపల్లిలో 3, గంగిపల్లిలో 8, కెల్లేడులో 2, లలితాపూర్‌లో 1, లింగాపూర్‌లో 2, మద్దికుంటలో 5, రంగపేటలో 2, శ్రీనివాస్‌నగర్‌లో 3, ఊటూర్‌లో 3, అన్నారంలో 4, వేగురుపల్లిలో 7, ముంజంపల్లిలో 1 మొత్తం 45 ఇళ్లు సర్వే చేసి జిల్లా అధికారులకు నివేదిక సమర్పించినట్లు ఆయన వివరించారు. సెప్టెంబర్‌లో మరో తొమ్మిది గ్రామాల్లో సర్వే చేస్తామని తెలిపారు.

డిసెంబర్‌లోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రతి ఇంటికి నల్లా నీరు అందించే మిషన్ భగీరథ పథకం నిర్మాణ పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, జిల్లాల కలెక్టర్లతో మిషన్ భగీరథ, ఇంట్రావిలేజ్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో డిసెంబర్ 2017 చివరి నాటికల్లా ఇంటింటికి నల్లా నీరు ఇస్తామని చెప్పిన సీఎం ఆశయాలకు అనుగుణంగా పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. నేషనల్ హైవే, పారెస్టు పర్మిషన్లు, రైల్వే లైన్ల విషయంలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించుకోవచ్చని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం ఎక్కువ కాలం ప్రజలు ఉపయోగపడేది కాబట్టి ఏమైనా డిజైన్లలో మార్పులు, చేర్పులు ఉంటే చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంట్రావిలేజ్ పనులు 2018 మార్చి వరకు పూర్తి చేసే విధంగా పనులు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రముఖ దేవాలయాలు వేములవాడ, కొండగట్టు, ధర్మపురి భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తారని, దానికి అనుగుణంగా డిజైన్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజనీర్ నియోజకవర్గాల వారిగా డీఈలతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఎక్కడైనా సమస్యలుంటే సంబంధిత ఎమ్మెల్యేల దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఈ పథకం కింద ఖర్చు చేస్తుందని నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. సమావేశంలో చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సిరిసిల్ల కలెక్టర్ కృష్ణభాస్కర్, పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జగిత్యాల సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, మిషన్ భగీరథ ఎస్ఇ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రకాశరావు, ఇరిగేషన్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

పీఈటీ పోస్టుల అప్‌గ్రేడేషన్ జీవో అమలుకు కృషి

రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్



మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ స్పోర్ట్స్: రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పెండింగ్‌లో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ జీవో అమలుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. జిల్లా వ్యాయామ, ఉపాధ్యాయ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ఆత్మీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లాస్థాయి పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు ఉత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కరీంనగర్ క్రీడాకారులు చూపుతున్న క్రీడా స్ఫూర్తి, ప్రోత్సాహం అమోఘం అన్నారు. మూడేళ్లుగా కరీంనగర్‌లో అనేక జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించి జాతీయ స్థాయిలో జిల్లా పేరు సంపాదించిందన్నారు. పెటా టీఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు డాక్టర్ సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ ఉద్యమాలకు నెలవు కరీంనగర్ అన్నారు. కరీంనగర్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సెమినార్, క్రీడలను నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, బొడిగె శోభ, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డీవైఎస్‌వో అశోక్‌కుమార్, రాష్ట్ర పెటా టీఎస్ సంఘ కార్యదర్శి రాఘవరెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘ అధ్యక్షులు నందెల్లి మహిపాల్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు జాలి మహేందర్ రెడ్డి, రమేశ్, ప్రద్యుమ్న కుమార్, బాబు శ్రీనివాస్, వై మహేందర్‌రావు, వేణుగోపాల్, జిల్లా పెటా టీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కడారు రవి, శ్రీనివాస్, యూనిస్ పాషా పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి

శిక్షణ కేంద్రం ఎంతో దోహదపడుతుంది

కరీంనగర్ టౌన్: పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్(డీపీఆర్‌సీ) శిక్షణ కేంద్రం ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ క్వార్టర్స్ సముదాయంలో 2 కోట్లతో మంజూరైన జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్(డీపీఆర్‌సీ) భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనంలో 200 మందికి శిక్షణ తరగతులు నిర్వహించుటకు ఆడిటోరియం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, జడ్పీ సీఈవో పద్మజారాణి, పంచాయతీరాజ్ ఎస్ఇ రవి ప్రకాశ్, ఇఇ మృత్యుంజయం, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

వెల్దిలో వంటగది నిర్మాణం పూర్తి

మానకొండూర్ : మధ్యాహ్నభోజన నిర్వాహకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంట గదుల నిర్మాణాలకు ఉపాధి హామీ పథకం కింద మార్చిలో నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా మానకొండూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు 22 వంటగదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. వంటగదుల నిర్మాణం ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎస్ఎంసీ చైర్మన్‌లు నిర్మించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రాథమిక పాఠశాలలకు పొడవు, వెడెల్పు ఆరు పీట్లతో రెండు గదుల నిర్మాణానికి రూ. 2 లక్షలు, ఉన్నత పాఠశాలలకు పొడవు 10, వెడెల్పు 06 పీట్లతో రెండు గదుల నిర్మాణానికి రూ. 2.50 లక్షల నిధులను మార్చిలో మంజూరు చేసి జూన్‌లో నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆయా గ్రామాలలో బేస్‌మిట్, లెంటల్ వరకు పూర్తి దర్శమిస్తున్నాయి, వెల్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తై ఆన్‌లైన్ ద్వారా పేమెంట్ చేసినట్లు ఏఈ సత్యప్రకాశ్ తెలిపారు. జిల్లాలో నిర్మిస్తున్న వంటగదుల నిర్మాణం ప్రగతిపై పీడీ సమక్షంలో కరీంనగర్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామంలో వంటగది నిర్మాణం పూర్తి చేయడం రాష్ట్రంలోనే మొదటిదని అధికారి సత్యప్రకాశ్‌ను పీడీ వెంకటేశ్వర్‌రావు అభినందించారు.



వెల్దిలో పూర్తైన వంట గది ఇదే

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎన్‌జీవో నాయకులు

సుభాష్‌నగర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ టీజేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న టీఎన్‌జీవో నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టీఎన్‌జీవో భవన్‌లో నిరసన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు కార్యక్రమాల్లో జిల్లాలోని ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని అంతం చేసేంత వరకు పోరాటాలు చేయాలని టీజేఏసీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజయ్యగౌడ్, కార్యదర్శి లక్ష్మణ్‌రావు, కటకం రమేశ్, జిల్లా నాయకులు ఆరెల్లి ప్రదీప్ కుమార్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య, టీఎన్‌జీవో పట్టణ అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, మామిడి రమేశ్, అమరేందర్‌రెడ్డి, కిషన్, ప్రదీప్, నాల్గవ తరగతి రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రామస్వామి, శ్రీచరణ్‌గౌడ్, రాజేశ్ భరద్వాజ్, కిరణ్ కుమార్, హర్మీందర్‌సింగ్, ముత్తయ్య, తిరుమల్, పోలు కిషన్, శారద, ఏఈ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్, వెంకటస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా మత సామరస్యానికి నిలయం

రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: మత సామరస్యానికి నిలయం కరీంనగర్ జిల్లా అని, అన్ని మతాలు గొప్పగా వర్ధిల్లాలని, అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సెప్టెంబర్ 2న జరుగే బక్రీద్ పండుగ ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్, నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక, ముస్లిం మతపెద్దలు, జిల్లా అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల మాన, ప్రాణ రక్షణ కరీంనగర్‌లో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశామన్నారు. జిల్లాలో అన్ని మతాలు గొప్పగా వర్ధిల్లాలని ప్రభుత్వం కోరుకుంటుందని తెలిపారు. బక్రీదు పండుగ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో సెప్టెంబర్ 1 నుంచి సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి తెలిపారు. ముస్లింలకు రెండు కోట్లతో ఎకరం భూమిలో షాదీఖానాను మంజూరు చేశామని, ఆధునిక హంగులతో నిర్మిస్తామని తెలిపారు. బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ బక్రీదు పండుగ ముస్లింలు వరుసగా మూడు రోజులు జరుపుకుంటున్నందున వారికి సానిటేషన్ ఇబ్బందులు కలగకుండా ట్రాక్టర్లను, సిబ్బందిని పంపించాలని నగరపాలక సంస్థ కమిషనర్‌కు సూచించారు. ఈద్గాల వద్ద నీరు నిల్వకుండ డస్ట్ వేయించాలని సూచించారు. మూడు రోజులు నీటి సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. సానిటేషన్‌లో భాగంగా బ్లీచింగ్ పౌడర్ సరఫరా చేయాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

బక్రీద్ పండగ ఏర్పాట్లపై జిల్లాలో మొదటిసారి సమావేశం

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా బక్రీదు పండుగ ఏర్పాట్లపై సమావేశం నిర్వహిస్తున్నామని, ఇది శుభపరిణామమన్నారు. నగరంలో రేకుర్తి, చింతకుంట, కళాభారతి, బైపాస్ రోడ్ నాలుగు ఈద్గా, దర్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహిస్తారని, ట్రాఫిక్‌ను మళ్లించాలని సూచించారు, ప్రభుత్వం అన్ని పండుగల ను జాతీయ పండుగలుగా జరుపుతుందని, అందరు గౌరించుకోవాలని, మతాలు వేరైనా అందరూ అన్నదమ్ముల్లాగా కలిసి మెలిసి ఉండాలని, శాంతియుతంగా రెండు పండుగలను జరుపుకోవాలని కోరారు. పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మత సామరస్యానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పౌరుని బాధ్యత మాదేనని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. బక్రీదు పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింలు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ట్రాఫిక్‌ను మళ్లిస్తామని తెలిపారు. జిల్లాలో మత సామరస్యం పెంపొందించాలని ముస్లిం మత పెద్దలు, హిందువులు, సిక్కులు అందరూ ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ సారి బక్రీదు పండగ, వినాయక నిమజ్జనం ఒకేసారి వస్తున్నందున గత నెల రోజుల నుంచి వరుసగా అన్ని మతాల పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయక నిమజ్జనానికి 250 సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాట్లు చేసి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక, ట్రాన్స్‌కో మోహన్‌రావు, మైనార్టీ సంక్షేమాధికారి అహ్మద్ అలీ, పశుసంవర్ధకశాఖ జేడీ విక్రమ్ కుమార్, ఆర్డీవో రాజాగౌడ్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో 'టాస్క్‌ఫోర్స్' దాడులు..

● అక్రమ దందాలపై ఫుడ్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ముప్పేట దాడి ● పాచిపోయిన బిర్యానీ, బూజుపట్టిన పచ్చళ్లు పట్టివేత

● నిర్వాహకులపై కేసులు నమోదు

కరీంనగర్ క్రైం : బిర్యానీ హౌజ్‌కు వెళ్లి గుమ గుమలాడే బిర్యానీని లొట్టలు వేసుకుంటూ తింటున్న భోజన ప్రియులు పారా హుషార్... పైకి కనపడుతున్న ఘుమఘుమలు, వాసనలు కేవలం పైపై మెరుగులే.. లోపల పాచిపోయిన బిర్యాని రైస్, దుర్గంధం వెలువడుతున్న మాంసం ముక్కలు.. ఇదీ కరీంనగర్‌లోని కొన్ని రెస్టారెంట్లలో వెలుగు చూ స్తున్న అసలు నిజాలు. కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం దాడులు చేసి నాణ్యత లేని పదార్థాలను వెలికితీశారు.

రెండు నెలలుగా కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ, కల్తీ దందాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.



బిర్యానీ హౌజ్‌లో సీజ్ చేసిన ఆహార పదార్థాలు

● శివాస్ బిర్యాని హౌజ్‌లో పాచిపోయిన..

కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తాలో ఉన్న శివాస్ బిర్యానీ హౌజ్‌పై మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా కుళ్లిపోయి దుర్గంధం వస్తున్న మాంసంతో తయారు చేస్తున్న బిర్యానీ, ఆహార పదార్థాలు బయటపడ్డాయి. వీటన్నింటిని సీజ్ చేసి షాపు యజమాని దూలం శివశంకర్‌పై కేసు నమోదు చేశారు. అధికారులకు అందిన సమాచారం మేరకు ఫుడ్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి దాడులకు పాల్పడ్డారు. వాసన రాకుండా సుగంధ ద్రవ్యాలు ఉపయోగించి బిర్యానీలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతే కాకుండా మూడు రోజుల కింద మిగిలిన బిర్యానీ నుంచి మాంసం ముక్కలు తీసి మళ్లీ ఉపయోగిస్తూ వేడి బిర్యానీ రైస్‌తో కలిపి వడ్డిస్తున్నట్లు గుర్తించారు. ఆహార పదార్థాల శాంపిళ్లు సేకరించి, హైదరాబాద్‌లోని నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టు అనంతరం నిర్వాహకులపై చర్యలు తీకుంటామని టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అమృత, తెలిపారు.

● క్వాలిటీ ఫన్ ఐస్‌క్రీం తయారీ కేంద్రంపై..

కరీంనగర్ రాంనగర్‌లో క్వాలిటీ ఫన్ కంపెనీ పేరుతో కల్తీ పదార్థాలు, నాసిరకపు ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్న కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు దాడి చేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. రాంనగర్‌లో కల్తీ పదార్థాలు ఉపయోగించి, నాసిరకంగా ఐస్‌క్రీమ్ తయారు చేసి జిల్లా అంతటికి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు అధికారులు దాడి చేసి నాసిరకపు ఐస్‌క్రీమ్ ఉత్పత్తులను సీజ్ చేశారు. నిర్వాహకుడు దారపునేని కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఫుడ్ఇన్స్‌పెక్టర్ శాంపిల్స్ సేకరించి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, ఫుడ్ఇన్స్‌పెక్టర్ అమృతశ్రీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

● బూజుపట్టిన పచ్చళ్లు..

కరీంనగర్ కోతిరాంపూర్‌లోని ఒక ఇంటిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీ చేసి నాలుగు పెద్ద టాంక్‌లలో నిలువగా ఉన్న బూజు పట్టిన పచ్చళ్లు పట్టుకున్నారు. నిర్వాహకుడు జడల సదానందంను అదుపులోకి తీసుకున్నారు. శాంపిళ్లను ఫుడ్ఇన్స్‌పెక్టర్ అమృతశ్రీ సేకరించారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐలు కిరణ్, నాగరాజు, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య..

గంభీరావుపేట : గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌కు చెందిన కొండాపురం నవత(21) అనే యువతి ఆత్మహత్యకు పాల్పడింది. నవత కొన్ని నెలలుగా అనారోగ్య కారణాలతో బాధపడుతోంది. తరుచూ ఫిట్స్, కడుపు నొప్పితో బాధపడుతున్న నవతను పలు ఆసుపత్రుల్లో చూపించి వైద్యం చేయించినా ఆరోగ్యం మెరుగు పడలేదు. దీంతో నవత తీవ్ర మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ లింగమూర్తి తెలిపారు.

నేతన్న ఆత్మహత్య

గంగాధర : క్యాన్సర్ భారిన పడిన ఓ నేతన్న జీవితంపై విరక్తి చెంది బలవన్మణానికి పాల్పడిన సంఘటన ఇది. స్థానిక ఎస్సై స్వరూప్ రాజ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాయమల్లు (75) అనే నేత కార్మికుడు సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మూత్రాశయంలో క్యాన్సర్ గడ్డ ఏర్పడినట్టు వైద్యులు తెలుపడంతో తీవ్రంగా కలత చెందిన రాయమల్లు అఘాయిత్యానికి పాల్పడినట్టు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యకు పాల్పడ్డ రాయమల్లు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

● న్యాయం చేయాలంటూ మృతుడి బంధువుల ధర్నా, రాస్తారోకో

● మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



నారాయణ మృతదేహం

హుజూరాబాద్ టౌన్: హుజూరాబాద్-జమ్మికుంట రోడ్డు పనుల్లో భాగంగా చేపడుతున్న పనులలో అజస్స్ మిక్చర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని నెట్టుకుంటూ వస్తున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో చికిత్స పొందుతూ మంగళవారం ఆసుపత్రిలో మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఆకుబత్తిని నారాయణ (70) హుజూరాబాద్‌కు మందులు కొనేందుకు తన టీవీఎస్ ఎక్స్‌ఎల్ ఏపీ 15బీజీ1668 నంబరుపై వచ్చాడు. ఈ క్రమంలో జమ్మికుంట రోడ్‌లో గల మహాత్మగాంధీ సూపర్ బజార్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని నెట్టుకుంటూ వస్తుండగా రోడ్డు పనులు చేస్తున్న అజస్స్ మిక్చర్ టీఎస్ 02ఈహెచ్ 4824 అనే వాహనం ఢీ కొట్టడంతో నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హోంగార్డు కుమార్ ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రోడ్డు పనులలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేయడంతో ప్రమాదం జరిగిందని, తమకు న్యాయం చేయాలని మృతుడి బంధువులు కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద అరగంట పాటు ధర్నా, రాస్తారోకో చేశారు. దీంతో భారీగా వాహనాలు నిలిచాయి. సంఘటన స్థలానికి సీఐ రమణామూర్తి, ఎస్‌ఐ లింగారెడ్డి చేరుకొని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. మృతుడి కుమారుడు రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● నారాయణ కుటుంబ సభ్యులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

రోడ్డు ప్రమాదంలో మరణించిన నారాయణ కుటుంబ సభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఏసీపీ రవీందర్‌రెడ్డితో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

బుగ్గల శ్రీను హత్య కేసులో...నిందితులను విచారిస్తున్న పోలీసులు

గోదావరిఖని: గోదావరిఖనిలో సంచలనం సృష్టించిన బుగ్గల శ్రీను హత్య కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని సీఐ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో విచారిస్తున్నారు. హత్యకు గల కారణాల గురించి ఆరా తీస్తున్నట్టు సమాచారం.

రియల్ ఎస్టేట్ వివాదాల్లోనే హత్య చేసినట్టు నిందితులు పేర్కొంటున్నట్టు తెలుస్తున్నది. మంగళవారం రాత్రి హత్యకు వినియోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. మంచిర్యాల జిల్లాలోని ఒక ప్రాంతం లో పోలీసులు ఈ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఆటో డ్రైవర్‌తో పాటు నిందితులు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈ హత్య విషయమై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మేడిపల్లి: రంగాపూర్ గ్రామంలో బోయినిపెల్లి జగన్ మోహన్‌రావు (53) అనే రైతు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందాడు. జగన్ మోహన్‌రావు తన వ్యవసాయ మోటర్‌కు విద్యుత్ సరఫరా కావడంలేదని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసి వైర్‌ను బాగు చేయడానికి స్తంభం ఎక్కాడు. స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి జగన్‌మోహన్‌రావు పోలంలో పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కలవారు వచ్చే సరికే జగన్‌మోహన్‌రావు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.



మృతుడు జగన్‌మోహన్‌రావు

చికిత్స పొందుతూ కౌలురైతు మృతి

కమాన్‌పూర్ : అప్పుల బాధ తట్టుకోలేక వారం క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మండల కేంద్రంలోని కిష్టంపల్లెకు చెందిన కారుపాకల కనకయ్య (50) అనే కౌలు చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మరణించాడు. కనకయ్య ఐదేళ్లుగా ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకోని సేద్యం చేస్తున్నాడు. మూడెళ్లుగా పంట దిగుబడి రాక మూడు లక్షలకు పైగా అప్పయ్యాడు. అప్పు తీర్చే దారి లేక ఈనెల 22వతేదీన తన ఇంటి వద్ద పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య స్వరూపా కుమారుడు మధు, కూతురు రజిత ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీలో మంగళవారం సాయంత్రం పాఠశాల విద్యార్థి నీలి సాయిరాంకీ(7)ని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు(ఏపీ 15 టీసీ 3304) ఢీకొట్టింది. రాంకీని తన అత్తమ్మ కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళుతుండగా వేగంగా వచ్చి న బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంకీ ఎడమకాలుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బస్సును వెంబడించి పట్టుకున్నారు. బాలుడిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. బస్సును వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్ శ్రావణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని బాలుడి తల్లి సంధ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



గాయపడిన సాయిరాంకీ

సిరిసిల్లలో పట్టపగలు చోరీ

వ్యాపారి ఇంటి తాళాలు పగులగొట్టి రూ 7లక్షల అపహరణ

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో పట్టపగలు దొంగలు చలరేగిపోయి ఇంటి తాళాలు పగులగోట్టి రూ 7లక్షల నగదును అపహరించుకపోయారు. పట్టణంలోని వెంకంపేట ప్రాంతానికి చెంది న పర్శవార్ జయరాం అనే వ్యక్తి వ్యాపారం చేస్తున్నాడు. మంగళవారం కుటుంబ సభ్యులతో వినాయకుడి పూజ కోసం వెళ్లారు. గమనించిన దొంగలు జయరాం ఇంట్లోకి వెళ్లి తాళాలు పగులగొట్టి బీరువాలోని రూ 7 లక్షల నగదు అపహరించారు. కొద్దిసేపటికి ఇంటికి చేరుకున్న జయరాం కుటుంబ సభ్యులు ఇంటి తాళం పగులగొట్టి ఉండటం చూసి ఆందోళన చెందిన దంపతులు ఇంట్లోకి వెళ్లి చూశారు. బీరువా తెరచి ఉండటంతో పాటు సామగ్రి చిందరవందరగా ఉండటంతో దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితులు బీరువాలో ఉన్న నగదు మాత్రమే చోరీ చేశారు. అందులో ఉన్న వెండి, బంగారు ఆభరణాలను ముట్టుకోలేదు. పరిశీలించిన సీఐ క్ల్యూస్ టీంను రప్పించారు. వేలిముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

గణేశ్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన తిప్పర్తి రవీందర్‌ను మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు పీవీచారి, పర్శరాములు, పీసీ రవిలు రవీందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

స్వప్నం..సాకారం

● రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి
● ధర్మపురి నియోజకవర్గంలో 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు


పూర్తి కావస్తున్న జైనా ఎత్తిపోతల పథకం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: రైతుల స్వప్నం సాకారమైంది. వృథాగా పోతున్న గోదావరి జలాలు ఉపయోగంలోకి వచ్చాయి. ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి కావడంతో ఇక బీడు భూములకు సాగునీరు అందనుంది. ధర్మపురి నియోజకవర్గంలో రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి కాగా దాదాపు 12 వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం కానుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు వృథాగా పోతున్న గోదావరి జలాలను వినియోగంలోకి తేవాలన్న సంకల్పంతో వీలున్న చోట ల్లా గోదావరిపై ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ధర్మపురి నియోజకవర్గంలో ఐదేళ్ల క్రితమే ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టినా అనేక అవాంతరాల మధ్య పనులు ప్రారంభం కాలేదు. దీంతో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకుని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సహకారంతో సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు మంజూరు చేయడంతో ఎత్తిపోతల పథకాలను వేగవంతంగా పూర్తి చేశారు. దీంతో చాలా కాలంగా సాగునీరందక వృథాగా ఉంటున్న భూములు పచ్చని పంటలతో కళకళలాడనున్నాయి.


రాయపట్నంలోని ఎత్తిపోతల పథకం

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, బీర్‌పూర్, ధర్మపురి, వెల్గటూర్ మండలాలను ఆనుకుని గోదావరి ప్రవహిస్తోంది. యేటా వేలాది టీఎంసీల నీరు వృథాగా పోతుండడంతో గోదావరి పరివాహక ప్రాంత రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి నీరు రైతులకు ఉపయోగపడేలా చేయాలని 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసింది. ధర్మపురి మండలంలోని రాయపట్నం, తిమ్మాపూర్, రాజారం, జైనా, దొంతాపూర్‌తో పాటు ఎడవెల్లి ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని నిర్ణయించారు. అటు అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. కానీ అప్పటి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి.

ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ ఆరు ఎత్తిపోతల పథకాల కోసం రూ.81 కోట్లు మంజూరు చేయించారు. రాయపట్నం వద్ద ఎత్తిపోతల పథకానికి రూ. 13 కోట్లు మంజూరు కాగా 1300 ఎకరాల ఆయకట్టు, తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.19.20 కోట్లు మంజూరు కాగా, 2300 ఎకరాల ఆయకట్టు, రాజారం ఎత్తిపోతల పథకానికి రూ.10 కోట్లు మంజూరు కాగా, 1200 ఎకరాల ఆయకట్టు, జైనా ఎత్తిపోతల పథకానికి రూ.11 కోట్లు మంజూరు కాగా, 1100 ఎకరాల ఆయకట్టు, దొంతాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.18.30 కోట్లు మంజూరు కాగా, 2 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎడపెల్లి ఎత్తిపోతల పథకానికి రూ.10 కోట్లు మంజూరు కాగా పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. 2012లోనే తిమ్మాపూర్, ఎడవెల్లి గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత జైనా, రాజారం, దొంతాపూర్, రాయపట్నం గ్రామాల్లో కూడా పనులు ప్రారంభించారు. 2014-15 సంవత్సరంలో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు.

● మంత్రి ఆదేశాలతో పనులు వేగవంతం..

ధర్మపురి మండలంలో అసంపూర్తిగా ఉన్న రాయపట్నం, తిమ్మాపూర్, జైనా, రాజారం, దొంతాపూర్, ఎడవెల్లి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు మంత్రి హరీశ్‌రావు ఈ ప్రాజెక్ట్‌లపై దృష్టి కేంద్రీకరించారు. నెల రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో పర్యటించి, రోళ్లవాగు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మపురి మండలంలో పర్యటించారు. గోదావరి ఒడ్డున ఉన్న రాయపట్నం వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పనులను స్వయంగా పరిశీలించారు. నత్తనడకన సాగుతుండటంతో కాంట్రాక్టర్లను, అధికారులను మందలించారు. పనుల్లో వేగం పెంచాలని, నెల రోజుల్లో పనులు పూర్తి కాకపోతే అధికారులను ఇంటికి పంపుతామని హెచ్చరించారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి కాంట్రాక్టర్ల చేత పనులు పూర్తి చేయించారు. రాజారం, జైనా, దొంతాపూర్ ఎత్తిపోతల పథకాలకు ట్రయల్‌రన్ నిర్వహించారు. రాజారం వద్ద కొంత మైనర్ రిపేర్ చేయాల్సి వచ్చింది. జైనా, దొంతాపూర్‌లో డిస్ట్రిబ్యూషన్ పైపులు కొన్ని చోట్ల అమర్చాల్సి ఉంది. దీంతో రాజారం, జైనా ఎత్తిపోతల పథకాల ప్రారంభోత్సవాలను వాయిదా వేశారు. రాయపట్నం, తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకాలు పూర్తి కావడంతో మంత్రి హరీష్ రావు చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. రాజారం, జైనా, దొంతాపూర్‌లో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను నెల రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. స్వయంగా తానే నెల రోజుల తర్వాత వస్తానని, ఈ మూడు పథకాలను ప్రారంభించడంతో పాటు దమ్మన్నపేట, స్తంభంపెల్లి, వెల్గటూర్‌లో నూతన ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేస్తానని హామీ ఇవ్వడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

● నీళ్లొస్తే బతుకులు బాగుపడతాయి..

- బూరగడ్డ రాజు, రైతు, తిమ్మాపూర్



ఎత్తిపోతల పథకంతో మా ఊరిలో పంటలకు నీళ్లు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా సాగునీరు లేక భూములన్నీ బీడుగా మారాయి. పంటలకు నీళ్లొస్తే మా బతుకులు బాగుపడతాయి. ఎత్తి పోతల పథకం ప్రారంభంకావడం ఆనందంగా ఉంది.

● ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు సాగునీరు..

- కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే, ధర్మపురి



ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు సాగునీరు అందనుంది. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు గోదావరి జలాలను వినియోగంలోకి తెస్తున్నాం. ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకుపోగానే నిధులు మంజూరు చేయడంతో సకాలంలో పనులు పూర్తి చేయగలిగాం. ఇప్పటికే ఆరు ఎత్తిపోతల పథకాలు పూర్తయ్యాయి. మరో మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలు పంపుతున్నాం. వీటి వల్ల 20 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుండటంతో ఆ భూములన్నీ సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నా.

రానున్న ఐదు రోజుల్లో

తేలికపాటి వర్షాలు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పొలాస పరిశోధనా క్షేత్రం ఏడీఆర్ డాక్టర్ ఎస్.లక్ష్మణ్ తెలిపారు. హైదరాబాద్ నుంచి అందిన సమాచారం ప్రకారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, 2-10 మి.మీ.ల వర్షం కురిసే అవకాశం ఉందని ఆయన చెప్పారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వద్ద, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదవుతాయని వివరించారు. గాలిలో తేమ ఉదయం 88-91 శాతం మేరకు, మధ్యాహ్నం 78-80 శాతం మేరకు ఉంటుందని తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు వరద నీరు

● ప్రాజెక్ట్ నీటిమట్టం
29.934 టీఎంసీలు


ప్రాజెక్ట్‌లో పెరిగిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో మళ్లీ వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో సోమవారం రాత్రి నుంచే ప్రాజెక్ట్‌లోకి నీటి ఉధృతి పెరుగుతూ వచ్చింది. మంగళవారం రాత్రి వరకు ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీ(1070.50 అడుగులు)లకు చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 11,578 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, ఉదయం 6 గంటల వరకు ప్రాజెక్ట్ నీటిమట్టం 29.26 టీఎంసీ(1070.20అడుగులు)లుగా ఉంది. ఉదయం 10 గంటలకు 22,353 క్యూసెక్కులకు పెరుగగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 22,974 క్యూసెక్కుల నీరు వచ్చింది. సాయంత్రం నుంచి కాస్త తగ్గుముఖం పట్టింది. 4 గంటలకు 18,542 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, రాత్రి 6 గంటలకు 16,642 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ (1091 అడుగులు)లు కాగా, మంగళవారం రాత్రి వరకు నీటిమట్టం 29.934 టీఎంసీ(1070.50 అడుగులు)లుగా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 36.103 టీఎంసీ(1073.40 అడుగులు)లుగా ఉంది. మొత్తం జూన్ 1 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్ట్‌లోకి 21.400 టీఎంసీల నీరు వచ్చి చేరింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల

విజయవంతమైన 6వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM	Cine Planet - కోంపల్లి 4.00PM	Asian Radhika - కాప్రా 1.10
PVR - మాదాపూర్ 5.10PM	Asian ఎ/సి - ఉప్పల్ 1.40	Multiplex - ఎల్‌బినగర్ 1.30
PVR - పంజాగుట్ట 10.40PM	ఇసిఐఎల్ - 9.15PM	Cinetown - మియాపూర్ 2.45PM
PVR - కూకట్‌పల్లి 12.45,10.30	INOX - బంజారహిల్స్ 1.50PM	Asian శ్రీదేవి - హన్మకొండ
Cinepolis - కూకట్‌పల్లి 2.00PM	Asian - కూకట్‌పల్లి 1.10PM	Geetha Asian గీతా - నిజామాబాద్
Cinepolis - మల్కాజ్‌గిరి 2.05PM	Asian - అత్తాపూర్ 10.30	ఎస్2 సినిమాస్ - వరంగల్
Cinepolis - అత్తాపూర్ 4.00PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 2.30
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70 ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
భారతీయ - వర్ధన్నపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
బాబా - నారాయణ్‌పేట్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
VRDRతిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్‌స్సోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

11.15,2.30,6.15,9.30	PVR - పంజాగుట్ట 12.00,7.45PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
Asian ఉప్పల్ 10.30,7.30,10.30	PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	కాటేదాన్11.00,2.00,6.00,9.00
Asian కూకట్‌పల్లి 10.00,7.40PM	INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
Asian - అత్తాపూర్ 10.30,7.40	INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
Asian ఎ/సి - కాప్రా 7.35PM	ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	Multiplex ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
Asian - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20	Asian హన్మకొండ 10.25,7.40PM
Asian ఎ/సి - చింతల్ 2.30 PM	Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00	Geetha Asian నిజామాబాద్ 1030,7.35,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Cinepolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM	ప్రతీమ ఎ/సి - కరీంనగర్
PVR - మాదాపూర్ 11.00,7.45	Cinepolis అత్తాపూర్ 11.00,5.05PM	ఎస్2 సినిమాస్ - వరంగల్
PVR - బంజారాహిల్స్ 1.00,11.00	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM	
	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40	

తిరుమల - కరీంనగర్	విశ్వరూప - కొత్తగూడెం	అలంకార్ - సూర్యాపేట్
ప్రతిమ - కరీంనగర్	వేణుగోపాల్ - పాల్వంచ	వెంకట్రామ - వరంగల్
దుర్గ ఎ/సి - జగిత్యాల	సాగర్ డీలక్స్ - మెదక్	శాంభవి ఎ/సి - కాజీపేట్
శ్రీనివాస - గోదావరిఖని	సంతోష్ - రామాయంపేట	GLOBAL CINEMAS
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	అశోక ఎ/సి - కల్వకుర్తి	

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్


PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి	Asian రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinepolis ఎ/సి - అత్తాపూర్	Asian శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	Multiplex విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	Asian షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	Asian శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	Asian సినీస్క్వేర్ఎ/సి - ఉప్పల్	Geetha Asian ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	Asian జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి	Asian ఎంక్యూబ్ - అత్తాపూర్	

కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం	మయూరి - మంచిర్యాల	భువనేశ్వరిఎ/సి - ఐజా
మహేశ్వరి - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర ఎ/సి - మరిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్
మహేశ్వరి - నారాయణ్‌పేట్	రంగా 70 ఎ/సి - వనపర్తి	రాఘవేంద్ర ఎ/సి - మక్తాల్
		మరియు మీ అభిమాన థియేటర్లలో

శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ - మూసాపేట్	PVR సెంట్రల్ - పంజాగుట్ట
Multiplex విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	PVR ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinemax Ameerpet ఎ/సి - అమీర్‌పేట్
PVR ఫోరం - కూకట్‌పల్లి	INOX జి.వి.కె. - బంజారాహిల్స్

రామకృష్ణ ఎ/సి - వరంగల్	భువనేశ్వరి ఎ/సి - ఐజా	తిరుమల ఎ/సి - ఉట్నూరు
శ్రీకృష్ణ 70 ఎ/సి - సత్తుపల్లి	మహేశ్వరి - మహబూబ్‌నగర్	రాఘవేంద్రా ఎ/సి - మక్తాల్
రంగా 70 ఎ/సి - వనపర్తి	లక్ష్మి 70 ఎ/సి - అచ్చంపేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న
బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Asian సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	Asian జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Asian ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	Asian Radhika రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	Asian శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemax Ameerpet బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemax Shameerpet లియోనియో - శామీర్‌పేట్	Multiplex విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	Asian షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	Asian శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	Geetha Asian ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో


మాట్లాడుతున్న మంత్రి ఈటల


జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల


మంథని ఎమ్మెల్యే పుట్ట మధు


ఎమ్మెల్సీ నారదాసు


పాతూరి సుధాకర్‌రెడ్డి


చొప్పదండి జడ్పీటీసీ సాంబయ్య

రైతుల అరెస్టుపై రచ్చ

- కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం
- రైతు సమన్వయ కమిటీలో రాజకీయ జోక్యంపై చర్చ
- వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం


సమావేశానికి హాజరైన జడ్పీటీసీలు

కరీంనగర్ టౌన్: కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణంపై ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణ సందర్భంగా పెద్దపల్లిలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా 300 మంది రైతులపై పోలీసులు కేసులు పెట్టడం జిల్లా పరిషత్‌ను కుదిపివేసింది. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయంపై చర్చిస్తున్న సమయంలో కాంగ్రెస్ జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు, కాటారం జడ్పీటీసీ చల్లా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపల్లిలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు వచ్చిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా వారి అభిప్రాయాన్ని తెలిపేందుకు వచ్చిన 300 మంది రైతులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. వెంటనే వాటిని ఎత్తివేయించాలని, సీబీఐతో విచారణ జరిపించి వివాదానికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని కోరడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ రైతులపై కేసులు నమోదు చేయలేదని, కాంగ్రెస్ కండువాలు కప్పుకొని సీఎం డౌన్..డౌన్.. టీఆర్ఎస్ డౌన్‌డౌన్ అన్న ఆ పార్టీ కార్యకర్తలపైనే కేసులు పెట్టారని అన్నారు. భూ నిర్వాసితుడు కాదు, రైతు సంఘం నాయకుడు కాదు, రైతు సమస్యలపై ఏనాడు మాట్లాడిన దాఖలాలు లేని నాయకులు పార్టీ కండువాలను కప్పుకొని ప్రజాభిప్రాయసేకరణలో గొడవ సృష్టించేందుకు రాగా పోలీసులు కేసులు పెట్టారని చెప్పారు. టీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారని, వీటిపై విచారణ జరుగుతుందని ఆ తర్వాత దోషులకు శిక్ష తప్పదని అన్నారు. భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో ఇప్పటికే తాము నాలుగుసార్లు వారితో చర్చించి వారి అంగీకారం మేరకే నష్టపరిహారం ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న భూసేకరణ చట్టం 2013 కంటే ఎక్కువ పరిహారం జీవో 123 ద్వారా అందుతుందని, ఈ విషయంపై చర్చించేందుకు రావాలంటూ మాజీ మంత్రి శ్రీధర్‌బాబును ఆహ్వానించినా రాలేదన్నారు. ఇప్పటికైనా వేదిక ఎక్కడ ఏర్పాటు చేసిన పరిహారం విషయంలో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు.

ఇరు వర్గాల మధ్య వాగ్వాదం


వాగ్వాదానికి దిగిన టీఆర్ఎస్ జడ్పీటీసీలు

ఎమ్మెల్యే కమలాకర్ వాఖ్యలను ఉపసంహరించుకోవాలని పట్టుబట్టడంతో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ కూడా తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తనతో పాటుగా ఎంతో మందిపై కేసులు పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేసిందని, నరహంతక కాంగ్రెస్ అనడంలో తప్పేముందన్నారు. తెలంగాణ భాషలో అప్పటి సమైక్య పాలకుల అరాచకాలపై మాట్లాడా రంటూ బలపరచడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతల మధ్య మరోసారి తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు జోక్యం చేసుకొని పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి ఈ స్థాయికి చేరిన సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డిని మనసు నొప్పించేందుకు తాము మాట్లాడలేదని, అర్థం చేసు కోవాలని కోరడంతో వివాదం సద్దుమణిగింది. దాదాపు గంటకుపైగా ఇదే అంశంపై తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరగడంతో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సమయాభావం వల్ల, మిషన్ భగీరథ తదితర సమావేశాలు న్నందున వ్యవసాయం, విద్య, వైద్యంపైనే చర్చించి సమావేశాన్ని ముగిస్తామని ప్రకటించారు.

కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు..: గంగుల కమలాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ నరహంతక కాంగ్రెస్ నాయకులకు కేసుల గూర్చి మాట్లాడే అర్హత లేదని, వీళ్లా కేసులు గూర్చి మాట్లాడేది అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా తాను టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నానని, అప్పుడు ఎస్సారెస్పీకి నీరు రాకుండా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేస్తుంటే అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడుతో సహా తామంతా అక్కడికి వెళ్లగా మహారాష్ట్ర ప్రభుత్వం తమను అరెస్టు చేసిందన్నారు. తమ అరెస్టును నిరసిస్తూ కరీంనగర్‌లో డీసీసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన ప్రస్తుత డిప్యూటీ మేయర్ రమేశ్, నాయకులు ఎడ్ల అశోక్, మరో దళిత నాయకుడు కొమ్ముల కృష్ణను అరెస్టు చే యించి నాలుగు పోలీసు స్టేషన్లలో తిప్పి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, దీంతో అనారోగ్యానికి గురైన కొమ్ముల కృష్ణ మృతి చెందాడని, ఇది నరహంతక చర్య కాదా అని నిలదీశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని అప్పటి సీఎం రోశయ్య కూడా ఖండించారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న తనపైనే 14 కేసులు పెట్టించారని, కాంగ్రెస్‌కు కేసుల గూర్చి మాట్లాడే నైతికత లేదని స్పష్టం చేశారు.

వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న కాంగ్రెస్ జడ్పీటీసీలు

దీంతో కాంగ్రెస్ జడ్పీటీసీలు చల్లా నారాయణరెడ్డి, సదయ్య ఇతర సభ్యులులేచి ఎమ్మెల్యే వాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. అదే సమయంలో సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టీ. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను నరహంతకులుగా పేర్కొనడం సరికాదని, వెంటనే ఆ వాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భూసేకరణ 2013 చట్టంలోని మార్కెట్ విలువకు మూడు రెట్లు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల పక్షాన కాంగ్రెస్ కోరితే వేరే విధంగా ఆపాదిస్తూ అక్రమ కేసులు పెట్టించారని, ఎవరు నరహంతకులో చెప్పాలని నిలదీశారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ కోసం పార్టీని పక్కనబెట్టి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించుకున్నామన్నారు. 'తెలంగాణ ఇస్తే పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించిన మేమా నరహంతకులం' అంటూ ఎదురుదాడికి దిగారు. నేరెళ్ల ఘటనను ఉదహరిస్తూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలతో జరిగిన ప్రమాదాల్లో 14 మందిని పొట్టనబెట్టుకున్నారని, అమాయకులైన ఎనిమిది మందిపై కేసులు బనాయించి అమానుషంగా వారిని చిత్రహింసలకు గురిచేశారని, ఒకే నంబర్‌తో 10 లారీల ద్వారా ఇసుక దందా కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, రాచరిక పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు. స్థానిక పోలీసులు చేసిన చర్యలను కాంగ్రెస్‌పై ఆపాదిస్తూ నరహంతకులని ఎలా వాఖ్యానించారని, వెంటనే ఎమ్మెల్యే కమలాకర్ తన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి తేల్చుకుంటామని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి బాసటగా ఆ పార్టీ జడ్పీటీసీలు, ఎంపీపీలు కూడా వాగ్వాదానికి దిగడంతో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ ఇక ఈ అంశాన్ని ముగించాలని సూచించారు.

నామమాత్రంగా...

- వ్యవసాయం, వైద్య అంశాలకే పరిమితం
- ఇతర అంశాలపై చర్చ లేకుండానే ముగింపు
- రెండున్నర గంటల్లోనే సమావేశం పూర్తి


జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

కరీంనగర్ టౌన్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఈటల రాజేందర్, చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, టీ.జీవన్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌తోపాటు ఏడు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్న జడ్పీ సర్వసభ్య సమావేశం నామమాత్రపు చర్చతో ముగిసింది. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో చర్చించేందుకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్ అర్బన్, భూపాలపల్లి, సిద్ధిపేట జిల్లాలకు సంబంధించిన వివిధ అంశాలతో కూడినే వేర్వేరు ఏజెండా ఏర్పాటు చేయగా, వ్యవసాయం, వైద్యంపైనే చర్చించి మమ అనిపించారు.

● వ్యవసాయంపై చర్చ:

ఉదయం 11.30 గంటలకు సమావేశం ప్రారంభం కాగానే ఏజెండా అంశాని కంటే ముందు సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరీ చేస్తామని చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కోరుతూ తీర్మానం చేయాలని మల్యాల జడ్పీటీసీ శోభారాణి కోరారు. అయితే ఏజెండా అంశాలపైనే ముందుగా చర్చిద్దామని, ఆ తర్వాత వాటిపై కూడా చర్చిద్దామని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ ఏజెండాలోని మొదటి అంశం వ్యవసాయంపై చర్చకు అనుమతించారు. ఈసందర్భంగా దేశంలోని అన్ని రంగాలకు కమిటీలుండగా అత్యధికంగా ఆధారపడి జీవించే వ్యవసాయ రంగంలో రైతులకు కమిటీలు లేవని, రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తుందని జేడీఏ శ్రీధర్ తెలిపారు. రెవెన్యూ గ్రామపరిధిలో 15 మంది సభ్యులను రైతు కమిటీకి ఎంపిక చేసి, వారితో మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీనిపై టీఆర్ఎస్ జడ్పీటీసీలు తన్నీరు శరత్‌రావు, సిద్ధం వేణు, సంజీవరెడ్డిలు మాట్లాడుతూ రెవెన్యూ గ్రామాలకు బదులుగా జనాభా ప్రాతిపదికన కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. రైతు సమన్వయ కమిటీల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో సమావేశాలను నిర్వహించి రైతులే కమిటీ సభ్యులను ఎన్నుకొని పారదర్శకత ఉండేలా చూడాలన్నారు. వీటిలో రాజకీయ జోక్యం ఉండకూడదని, నామినేటెడ్ చేస్తే రాజకీయ ప్రభావం పడుతుందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంఠ కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పారదర్శకత కోసమే కేసీఆర్ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని, గతంలో కాంగ్రెస్‌హయాంలో ఆదర్శ రైతుల ఎంపికలో జరిగిన అవకతవకలకు తావుండదని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎదురుదాడికి దిగారు.

ఆ తర్వాత దాదాపు గంటసేపు కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణంపై పెద్దపల్లిలో జరిగిన ప్రజాభిప్రాయసేకరణ సందర్భంగా 300 మంది రైతులు, మాజీ మంత్రి శ్రీధర్‌బాబుపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ కాంగ్రెస్ జడ్పీటీసీలు చల్లా నారాయణరెడ్డి, సదస్యులు కోరడంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ, ఎంపీపీల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత వైద్యం, విద్య రంగాలపై చర్చిస్తామని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ ప్రకటించినప్పటికి కేవలం వైద్య రంగంపైనే చర్చించారు.

● వైద్యంపై..:

ఈ సందర్భంగా వేములవాడ, మల్యాల, రాయికల్ జడ్పీటీసీలు మాట్లాడుతూ కేసీఆర్ కిట్లతో పిహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెరిగాయని, అయితే అందుకు తగ్గట్లు డాక్టర్లు, సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నందున డాక్టర్లను నియమించాలని కోరారు. జడ్పీ కో అప్షన్ సభ్యుడు జమీలొద్దీన్ మాట్లాడుతూ కరీంనగర్‌లో కొత్తగా నిర్మించిన మాతాశిశు సంరక్షణ కేంద్రం చాలా బాగుందని, అక్కడ ఏయే సేవల కోసం ఎక్కడికి వెళ్ళాలో తెలిపే వారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందుకోసం ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. చామన్‌పల్లిలోని పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించాలని, ఆసీఫ్‌నగర్‌లో మంజూరైన పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ సమయాభావం, ఇతర కార్యక్రమాలుండటంతో సమావేశాన్ని ముగిస్తున్నామని, ఆర్‌అండ్‌బీ రోడ్లను పీఆర్ రోడ్లుగా మార్చేందుకు తీర్మానం చేద్దామని కోరుతూ సమావేశాన్ని మధ్యాహ్నం 2.30 గంటలకు ముగించారు. దీంతో ఇతర ఎజెండాలోని ఏ అంశంపైగానీ, సమస్యలపైగానీ కనీసం చర్చించే అవకాశం కూడా లేకుండా పోయిందని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తితో వెళ్లిపోయారు.


కాటారం జడ్పీటీసీ చల్లా నారాయణరెడ్డి


మల్యాల జడ్పీటీసీ శోభారాణి


మహాముత్తారం జడ్పీటీసీ రాజిరెడ్డి


మానకొండూర్ జడ్పీటీసీ సుగుణాకర్


జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు జమీలొద్దీన్

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

- నాలుగు నెలల్లో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు
- రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర ఆర్థిక, పౌరసరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లపై సమీక్ష నిర్వహించగా ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేరని, విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులు లేరని, సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్లలో తరగతి గదులు, ప్రహరీ, మరుగదొడ్ల నిర్మాణాల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే లు కోటి రూపాయలు, మంత్రిగా తాను మూడు కోట్ల రూపాయలను కేటాయించి ప్రతిపాదనలను తయారు చేయించామన్నారు. ఆ పనులు కొన్ని పూర్తి కాగా, మిగిలిన పనులను త్వరలో పూర్తిచేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో ఫర్నీచర్‌ను సమకూర్చేందుకు కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలను సేకరించామని, నాలుగు నెలల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు కార్పొరేట్ స్థాయి ఫర్నీచర్‌ను సమకూర్చుతామన్నారు.


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

● రూ. 10 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలన్నిటిని పరిశీలించి 10 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టామని అన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కూడా ప్రభుత్వ వైద్యశాలలను 30 కోట్ల రూపాయలతో ఆధునీకరిస్తామని మంత్రి ఈటల తెలిపారు. కేసీఆర్ కిట్స్‌తో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య ప్రస్తుతం 60 శాతానికి పెరిగాయని, అవి 70 నుంచి 80 శాతానికి పెరుగుతాయన్నారు. మల్యాలలో త్వరలోనే కొత్త పీహెచ్‌సీ మంజూరు చేస్తామని ప్రకటించారు. నిధులు లేక జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు పడుతున్న బాధలను అర్థం చేసుకున్నానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

● పాత జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలు

సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా అంచెలంచెలుగా కరీంనగర్‌తోపాటు పాత పది జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. సమైక్య పాలనలో ఉస్మానియా, నిజాం వైద్యకళాశాలలు, కాకతీయ మెడికల్ కళాశాల మాత్రమే ఉండేవని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పార్టీల కతీతంగా భాగస్వాములు కావాలని మంత్రి ఈటల పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు 6 వేల 500 కోట్లతో రైతు సమన్వయ కమిటీలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తుందని, ఈ కమిటీకి విశిష్ట అధికారాలు కల్పిస్తామన్నారు. రైతుల సమ్యలను పరిష్కరించే సత్తా కలిగిన వారితో ఈ కమిటీలను ఏర్పాటు చేస్తే ప్రయోజనముంటుందని నామినేట్ చేస్తున్నామని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడితే వచ్చే జూన్ నాటికి ఎల్లంపల్లి, మిడ్‌మానేరు పూర్తయితే వాటర్‌హబ్‌గా కరీంనగర్ మారుతుందని, చివరి ఆయకట్టుకు కూడా నీరందిస్తామని మంత్రి ప్రకటించారు.

● రైతు సమన్వయ కమిటీలో రాజకీయాలకు తావివ్వకూడదు...

జీవన్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే

రాష్ట్రంలో ప్రధాన రంగమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి రైతులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కమిటీల ఏర్పాటులో సభ్యులను నామినేట్ చేయడం ద్వారా రాజకీయ జోక్యం కలుగుతుంది. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి కమిటీలు వేయాలి. రైతు రుణమాఫీ క్షేత్రస్థాయిలో సరిగా జరుగలేదు. జగిత్యాల నియోజకవర్గంలో యూనియన్ బ్యాంకు, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు నాలుగో విడత రుణమాఫీ నిధులు మంజూరు చేయలేదు.

రైతు సమస్యల పరిష్కారానికే సమన్వయ కమిటీలు: ఎమ్మెల్సీ నారదాసు

రైతు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుంది. గత ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా వ్యవసాయం దండుగ అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నదే టీఆర్ఎస్ లక్ష్యం. కుల, మతాలకతీతంగా భూమి ఉన్న రైతులతోనే ఈ కమిటీలు ఏర్పడతాయి. ఇందుకు పార్టీలకతీతంగా సహకరించాలి.

యాసంగిలో చివరి ఆయకట్టుకు నీరందించాము..: ఎమ్మెల్యే గంగుల

రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ జిల్లాలో వాటర్ కమిటీలను ఏర్పాటుచేసి ఎమ్మెల్యేలతో సమన్వయం చేయడంతో యాసంగి పంటకు డీ-83,డీ-86 కెనాల్స్‌ద్వారా చివరి ఆయకట్టుకు కూడా నీరందించగలిగాం.. సకాలంలో రైతులకు నీరు, కరెంటు ఇవ్వడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. రైతు సమన్వయ కమిటీలను రెవెన్యూ గ్రామ పరిధిలో 15 మందితో ఏర్పాటు చేస్తామని జీవోలో పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలున్నాయి. మిగిలిన ముగ్గురిని ఎలా ఎన్నుకోవాలనే విషయంపై స్పష్టత ఇవ్వాలి. మల్కాపూర్, లక్ష్మీపూర్ రెండు రెవెన్యూ గ్రామాలైనా ఒకటే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ కమిటీ సభ్యులెంతమందిని ఎన్నుకోవాలి. ఈ కమిటీల్లో మూడో వంతు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి. కరీంనగర్ మండలంలో మహిళా రైతులు లేరు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

రాజకీయ అవినీతి పూర్తిగా తగ్గింది: మంథని ఎమ్మెల్యే పుట్ట మధు

టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ అవినీతి పూర్తిగా తగ్గింది. ఈ విషయాన్ని సర్వేలు కూడా వెల్లడిస్తున్నాయి. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు పూర్తిగా పారదర్శకతగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలతో గ్రామాల్లో రేషన్ డీలర్లు, ఇసుక స్మగ్లర్లు, బెల్లం విక్రయించి గుడుంబాకు సహకరించేవారు భయాందోళనలకు గురవుతున్నారు.

కేంద్ర నిధుల కోసం ఢిల్లీకి తీసుకెళ్లండి: జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ



కేంద్ర, రాష్ట్రాల నుంచి నిధులు రాకపోవడంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక జడ్పీటీసీలు, ఎంపీపీలు ఆవేదన చెందుతున్నారు. జిల్లా పరిషత్ నిధులు లేక కళావిహీనంగా మారింది. మంత్రి చొరవ చూపి కేంద్రం నుంచి నిధులు ఇప్పించేందుకు మమ్మల్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి. జడ్పీకి గతంలో సంవత్సరానికి సీనరేజీ, స్టాంపుడ్యూటీ, ఇతరత్రా నిధుల ద్వారా 135 నుంచి 140 కోట్లు వచ్చేవి. వాటితో జడ్పీటీసీలు, ఎంపీపీలు అభివృద్ధి పనులు చేసేవారు. ఇప్పుడు అవి రావడం లేదు.

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్లు, బయోకెమిస్ట్లు, ఎపిడెమియోలజిస్ట్లు, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



ఔనా!


నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.




చెప్పగలరా?

జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

పదాలు గుర్తించండి

shoe	x	k	c	o	l	b
duck	l	n	e	e	r	g
doll	l	g	l	o	b	e
globe	o	q	n	c	w	c
block	d	n	s	h	o	e
green	u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం

జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు
విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FROUM MALL - 2.00PM
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM
ASIAN MULTIPLEX - 4.40PM
ASIAN - 1.40,7.30
ASIAN RADHIKA MULTIPLEX - 7.40PM
ASIAN - 10.40, 1.40,7.25PM
Cine - 1.20
MULTIPLEX SVK - 10.15PM
GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM
T 11.15,6.15
ASIAN - 10.40, 4.30,10.25PM
SVC - 4.30,10.25
- 12.10, 3.15,6.25,9.40

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



వరంగల్
లక్ష్మణ్ 70 ఎ/సి - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట
రామ్‌రాజ్ 70 ఎ/సి - నర్సంపేట్
శ్రీనివాస - మహబూబాబాద్
ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి
కాకతీయ 70 ఎ/సి - పరకాల
దేవి 70 ఎంఎం ఎ/సి - జనగాం
వెంకటేశ్వర 70 ఎ/సి - తొర్రూర్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల 70 ఎ/సి - ములుగు
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
మెహర్‌రంగ ఎ/సి - పసర
సూర్య కళామందిర్ ఎ/సి- నెక్కొండ
బాలాజీ 70 ఎ/సి - చేర్యాల
తిరుమల 70 ఎ/సి - పాలకుర్తి
నారాయణ 70 ఎ/సి - హసన్‌పర్తి
మోహన్ 70 ఎ/సి - కేసముద్రం

ఖమ్మం
శ్రీనివాస 70 ఎ/సి - ఖమ్మం
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
పరమేశ్వరి ఎ/సి- కొత్తగూడెం
వేణుగోపాల్ ఎ/సి- పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ ఎ/సి- భద్రాచలం
సాయిబాలాజీ ఎ/సి - సత్తుపల్లి
శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా ఎ/సి- అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస ఎ/సి- మధిర
వాసవి 70 ఎ/సి - మధిర
సత్యభాస్కర్ ఎ/సి - మణుగూర్
వాసవి 70 ఎ/సి - వైరా
నరసింహా ఎ/సి - ఎన్కూర్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చెర్ల
బాలాజీ 70 ఎ/సి - దమ్మపేట
జగదాంబ ఎ/సి- వెంకటాపురం
శివం 70 ఎ/సి - సారపాక
దుర్గా 70 ఎ/సి - బోనకల్

కరీంనగర్
తిరుమల ఎ/సి - కరీంనగర్
మమత 70 ఎ/సి - కరీంనగర్
శ్రీరామ 70 ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్లా
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
శ్రీనివాస 70 ఎ/సి - పెద్దపల్లి
శివరామకృష్ణ ఎ/సి - వేములవాడ
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ ఎ/సి - హుజురాబాద్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
వెంకటేశ్వర కళామందిర్ - హుస్నాబాద్
అన్నపూర్ణ 70 ఎ/సి - ముల్కనూర్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సారధి కళామందిర్ - కమలాపూర్

నిజామాబాద్
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దర్శన్ డీలక్స్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ 70 ఎ/సి - భీంగల్
లక్ష్మి 70 ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర 70 ఎ/సి - దర్పల్లి
కృష్ణ 70 ఎ/సి - నందిపేట
పరమేశ్వరి ఎ/సి - బిచ్కుంద
రామ్‌ప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస 70 ఎ/సి - గద్వాల్
శ్రీరమణ 70 - నాగర్‌కర్నూల్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
మనోహర్ ఎ/సి - నారాయణపేట్
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర ఎ/సి - ఆమనగల్
వెంకటరమణ ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 ఎ/సి - ఐజా
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర 70 ఎ/సి - పెబ్బేరు
హైటెక్ 70 ఎ/సి - ఆత్మకూరు
సత్యనారాయణ ఎ/సి- మద్దూరు
రాఘవేంద్ర ఎ/సి- దేవరకద్ర
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్

నల్గొండ
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర 70 ఎ/సి - మిర్యాలగూడ
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
కిషోర్ 70 ఎ/సి - సూర్యపేట
మనోజ్ 70 ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస 70 ఎ/సి - హుజూర్‌నగర్
అంజిరెడ్డి 70 ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 ఎ/సి - హాలియా
సుజన విమ్యాక్స్ ఎ/సి - చిట్యాల
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
వెంకట్రామ ఎ/సి - నేరేడుచర్ల
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
సత్యనారాయణ ఎ/సి - చండూరు
సాయిరామ్ ఎ/సి - పోచంపల్లి
తార 70 ఎ/సి - మోత్కూర్
ఆనంద్ రాయల్ ఎ/సి - దిండి

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ ఎ/సి - ఆదిలాబాద్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
మయూరి ఎ/సి - మంచిర్యాల
రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
కమల 70 ఎంఎం ఎ/సి - భైంసా
వెంకటరమణ - సిర్పూర్‌ఖాగజ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సి.సి.సి శ్రీరాంపూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

మెదక్
సాగర్ డీలక్స్ ఎ/సి - మెదక్
అనురాగ్ ఎ/సి- జహీరాబాద్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
నటరాజ్/రుక్మిణి - సంగారెడ్డి
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - జోగిపేట
సంతోష్ - రామాయంపేట్
శ్రీనివాస 70 ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్

రంగారెడ్డి
లక్ష్మి 70 ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
సాయికృష్ణ 70 ఎ/సి - పరిగి
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Big Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
BR హైటెక్ - మాదాపూర్
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
కుమార్ ఎ/సి - కాచిగూడ
సెలెక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం
గెలాక్సి ఎ/సి - టోలిచౌకి
SVC సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహుదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీ లలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

గ్రామాలకు బస్సుల కొరత

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, గ్రామస్థులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

కరీంనగర్ రూరల్: కరీంనగర్ రూరల్ మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలు అరకొరగా ఉన్నాయి. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రూరల్ మండలంలో 18 గ్రామాలుండగా జిల్లా కేంద్రం నుంచి మంచిర్యాల వెళ్లే ప్రధాన రహదారిపై కలిగిన నగునూర్, తీగలగుట్టపల్లి, గోదావరిఖని వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న దుర్శేడ్, మొగ్దుంపూర్ గ్రామాలలో ప్రజలకు కొంత వరకు ప్రయాణం సులభంగా ఉంది. మిగిలిన 14 గ్రామాలు జూబ్లినగర్, ఫకీర్‌పేట, బహదూర్‌ఖాన్‌పేట, చామనపల్లి, కొండాపూర్, చెర్లబూత్కూర్, మందులపల్లి, నల్లకుంటపల్లి, చేగుర్తి, వల్లంపాడ్, గోపాల్‌పూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు సరిగా నడవకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఆటోలపై ఆధారపడి రాకపోకలు సాగిస్తున్నారు. ఆరెపల్లి, బొమ్మకల్, తీగలగుట్టపల్లి గ్రామాలు కరీంనగర్ పట్టణాన్ని ఆనుకొని ఉండడంతో ఆ గ్రామస్థులు ఎక్కువ మంది సొంత వాహనాలపై రాకపోకలను సాగిస్తున్నారు.



గతంలో గ్రామాలకు బస్సు లు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నడిచేవి. ప్రస్తుతం కొన్ని గ్రామాలకు బస్సు సర్వీసులు పూర్తిగా నడువక విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామాలకు ప్రతి రోజు బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

● బస్సులు రావడం లేదు

- ఆంజనేయులు, సర్పంచ్, బహదూర్‌ఖాన్‌పేట



గతంలో గ్రామం నుంచి ఆర్టీసీ బస్సు నడపాలని అధికారులను కలువగా వారు గ్రామం నుంచి జూలపల్లి మీదుగా సర్వీస్ నడిపించారు. ప్రస్తుతం గ్రామానికి బస్సులు రావడం లేదు. బస్సు నడిచిన సమయంలో ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియని పరిస్థితి ఉంది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరంగా యాత్ర

కొత్తపల్లి: ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 31వ తేదిన తిరంగా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ ఓబీసీ జోనల్ ఇంచార్జి తాళ్లపెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంటలోని దాసరి విజయ గార్డెన్‌ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు పర్శరాములు అధ్యక్షతన జరిగింది. ఆయన హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 17వ తేదిన అధికారింగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైయం జిల్లా అధ్యక్షుడు బోయినపెల్లి ప్రవీణ్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జువ్వాజి రమేష్, సినియర్ నాయకులు కడార్ల రతన్; శ్రీనివాస్, సాయి, నలువాల మహేష్, శేఖర్, శివరాజ్, శివ, కుకట్ల రమేష్, వామన్, రమణ, వనినోద్, కుకట్ల రమేష్, మల్లేశం, శివ పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

కొత్తపల్లి: రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ముద్దసాని లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఏర్పాటు చేసుకున్నారు. సీతరాంపూర్ గ్రామ పరిధిలోని ఆర్‌బివివిఆర్ కళాశాలలో సంఘం ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షునిగా ముద్ద సాని లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా పింగిలి వెంటర రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గన్ను మహేశ్వర్‌రెడ్డి, రేకుల పల్లి రవీందర్‌రెడ్డి, చాడ రవీందర్‌రెడ్డి, తడబోయిన శ్రీనివాస్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరహరి జగ్గారెడ్డి, మహిళ విభాగం ఉపాధ్యక్షురాలిగా కరుణకంటి మంజులరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బేతి వనజలు ఎన్నకయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా దాసరి రాంరెడ్డి, రాయిరెడ్డి రాంరెడ్డి, పెంచాల రాంరెడ్డి, బేతి రాజిరెడ్డి, కోశాధికారి బారాజు కేశవరెడ్డి, ప్రచార కార్యదర్శి కంకణాల విజయేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల తిరుమల్‌రెడ్డి, సంస్కృతిక కార్యదర్శి అన్నాడి గజేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మూల వెంకటరెడ్డి, మ్యాకల మునిందర్‌రెడ్డి, తక్కిటి సత్యనారాయణరెడ్డి, ఒంటెల కృష్ణరెడ్డి, సంపత్ రెడ్డి, నరహరి రామకృష్ణరెడ్డి, గుడిపాటి శ్రీనివాస్‌రెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

సీతరాంపూర్ గ్రామ సిబ్బందికి జీతాలు పెంపు

- నేడు వెలువడనున్న ఉత్తర్వులు



సీతరాంపూర్ గ్రామ పంచాయతీ

కొత్తపల్లి: సీతారాంపూర్ గ్రామ సిబ్బందికి జీతాలు పెరగనున్నాయి. గ్రామ వార్డు సభ్యులతో జీతాలు పెంపునకు తీర్మానం చేసి సంవత్సరం కిందట డీపీఓకు ప్రతిపాదనలు పంపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చొరవతో కలెక్టర్ ఆమోదించారు. మంగళవారం సాయంత్ర జీతాల పెంపు ఆర్డర్ వెళ్లనుందని తెలిసింది. అయితే గ్రామ పంచాయతీలో ముగ్గురు కారోబార్‌లు, ఇద్దరు ఎలక్ట్రిషన్‌లు, 16మంది స్వీపర్లు పని చేస్తున్నారు. కారోబార్‌కు గతంలో 6వేలు ఉండగా 9వేలు పెంచుతూ, ఎలక్ట్రిషన్‌లకు గతంలో 4వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం 6.500 రూపాయలకు పెంచారు. 16 మంది స్వీపర్లకు 3వేల నుంచి ఏకంగా రెట్టింపు చేసి 6వేలు చేసి ప్రతిపాదనలు పంపారు. మంగళవారం ఉత్తర్వులు వెలువడనుండటంతో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

జీతాలు పెంచేందుకు కృషి

- జంగిలి సాగర్ (సర్పంచ్)



గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు పెంచి ఆదుకోవడానికి నా వంతు కృషి చేశాను. ఇన్నాళ్లుగా ఈ ఫైల్ పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యే చొరవతో ఈ ఫైల్ కదిలి ఉత్తర్వులు వెలువడనుంది. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా గ్రామంలో మరింత ఆసక్తిగా పని చేయడానికి ముందుంటారు.

ప్రతిమలో అరుదైన శస్త్ర చికిత్స

- గుండెలోపల కణతిని తొలగించిన వైద్యులు

కరీంనగర్ రూరల్: మండలంలోని నగునూర్ గ్రామంలోని ప్రతిమ వైద్యశాలలో డాక్టర్లు అరుదైన గుండె శస్త్రచికిత్స చేసి ఓ మహిళకు ప్రాణం పోశారు. ప్రతిమ వైద్యశాల కార్డియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ రవీందర్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన శంకరవ్వ(40) 15 రోజులుగా అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంది. కుటుంబ సభ్యులు నగునూర్ గ్రామంలోని ప్రతిమ వైద్యశాలకు తీసుకురాగా వైద్య పరీక్షచేసి గుండెలోపల భాగంలో బేనిన్ ట్యూమర్ అనే కణతిని గుర్తించి నాలుగు రోజుల క్రితం 14 గంటలు శ్రమించి శస్త్ర చికిత్స చేసి కణతి తొలగించామని తెలిపారు. బేనిన్ ట్యూమర్ కేసులు అరుదుగా వస్తాయని వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దిల్జిత్ అరోరా, డాక్టర్ హరీష్ బాదామి, డాక్టర్ నిఖిల్, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	40.00
బీరకాయలు	40.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లది)	15.00
క్యాబేజీ	30.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	60.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	60.00
కాలిఫ్లవర్	60.00
క్యారెట్	80.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	20.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	50.00
చామగడ్డ	40.00
పాలకూర	40.00
తోటకూర	30.00
కొత్తిమీర	160.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

పప్పులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200





శివ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
రాజాడీలక్స్	అర్జున్‌రెడ్డి
సాయికృష్ణ	ఆనందోబ్రహ్మ
తీరందాజ్	ఫిదా
శ్రీ తిరుమల	వీఐపీ-2
మమత	లై

ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1:అర్జున్‌రెడ్డి(తె):10.15ఉ, 7.10రా, వీఐపీ-2 (తె):4.35సా, వివేకం(తె): 1.45మ,నేనే మంత్రి(తె): 10.40రా,

స్క్రీన్-2: జయ జానకి నాయక(తె): 11.15ఉ, 5సా,లై(తె): 2.10మ, 10.20రా, ఆనందోబ్రహ్మ (తె): 7.50రా, ఫిదా (తె): 4.40సా,అర్జున్‌రెడ్డి(తె):1.10మ, 10.30రా,

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208

బ్లడ్ బ్యాంకులు..

సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	86.00	95.00
విత్‌స్కిన్	136.00	140.00
స్కిన్‌లెస్	170.00	170.00
బోన్‌లెస్	300.00	350.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

బులియన్



బంగారం

(24క్యారెట్లు)	30,400
(22క్యారెట్లు)	27,850
వెండి(కిలో)	41,300

మురికి కాల్వల నిర్మాణ పనులు ప్రారంభం

చొప్పదండి: చొప్పదండి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 7వ వార్డులో 4 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. రెండు లక్షల పంచాయతీ నిధులు, రెండు లక్షల 14వ ఫైనాన్స్ నిధులతో రెండు చోట్ల మురికి కాల్వల నిర్మాణానికి వార్డు సభ్యుడు నలమాచు రామకృష్ణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి చంద్రశేఖర్, లోక రాజేశ్వర్‌రెడ్డి, కుసుకుంట్ల భూంరెడ్డి, కుసుకుంట్ల మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి, జలపతిరెడ్డి, కల్లెపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు పని కల్పించడానికే బతుకమ్మ చీరలు

● ఎమ్మెల్యే శోభ

గంగాధర: నేతన్నలకు చేతి నిండా పని కల్పించడానికే ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. మండలంలోని గర్శకుర్తిలో పద్మశాలి కమ్యూనిటీ హాలు, ఉప్పరమల్యాలలో అంబేద్కర్ కమ్యూనిటీహాలు, మల్లాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పనుల ప్రారంభానికి వేసిన శిలాఫలకాలను మంగళవారం ఎమ్మెల్యే శోభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గర్శకుర్తిలో పవర్ లూమ్స్‌పై ఉత్పత్తి అయిన బతుకమ్మ చీరలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేతన్నలకు చేతినిండా పని కల్పించడంతోపాటు చీరలు కొనుగోలు చేసుకోలేని ఆడపడుచులకు ఉచితంగా అందించడం వల్ల దసరా, బతుకమ్మ పండుగలను ఆనందంతో జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ చీరను గ్రామ వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ దంపతులు ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం గంగాధర చౌరస్తాలోని టీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీపీలు దూలం బాలగౌడ్, వాసాల రమేశ్, సర్పంచ్‌లు కల్వకోట సవితాదేవి, గంద్ర విజయ, లింగారెడ్డి, సిరిమల్ల చంద్రమోహన్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఎండీ నజీర్, ఎంపీటీసీ సభ్యులు ముద్దం జమున, బావు మల్లేశం, రావుల లక్ష్మణ్, న్యాతరి పద్మ, తహసీల్దార్ సరిత, వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు అన్నల్‌దాస్ లక్ష్మీరాజం, పద్మశాలి సంఘం నాయకులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


గర్శకుర్తిలో బతుకమ్మ చీరను ఎమ్మెల్యేకు అందిస్తున్న పవర్‌లూమ్స్ యజమాని దంపతులు


గంగాధరలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శోభ

కొలిమికుంటలో బీజేపీ తిరంగా యాత్ర


కొలిమికుంటలో తిరంగా యాత్రను నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్రను నిర్వహించారు. యువతలో దేశభక్తిని కలిగిచడమే తిరంగా యాత్ర లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షుడు చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల శశికుమార్, జక్కుల శంకర్, మడుపు నరేందర్, తాటికొండ కుమార్, గన్ను రాంమోహన్, చీకట్ల తిరుపతి, చొక్కాల అజయ్, మల్యాల రాములు, సత్తు శ్రీనివాస్, అజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'తెలుగు భాషను రక్షించుకోవాలి'


కార్యక్రమంలో మాట్లాడుతున్న అధ్యాపకుడు

చొప్పదండి: ఉద్యోగాభివృద్ధి కోసం పరభాషలను నేర్చుకుంటున్నా తెలుగు భాషను రక్షించుకోవాలని చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ అన్నారు. మంగళవారం కళాశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు హరికిషన్, సమ్మయ్య, శ్రీనివాసులు, పూజ, శరత్‌చంద్ర, వనజ, లత, ఐలయ్య, శ్రీనివాస్, భరణిలు పాల్గొన్నారు.

వినాయకుడి మండపం వద్ద ఎస్ఐ పూజలు


తిర్మలాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న ఎస్ఐ

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఎస్ఐ నరేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తడగొండ సత్యరాజ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే వెదిరలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'సమాచారం ఇవ్వకుండా అవమానిస్తున్నారు'

రామడుగు: మండల పరిషత్‌కు ఎన్ని నిధులు వస్తున్నాయి. ఏ పనులు చేపడుతున్నారనే సమాచారం ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని గోపాల్‌రావుపేట-1 ఎంపీటీసీ కర్ర సత్యప్రసన్న ఆవేదన వ్యక్తం చేశారు. రామడుగు మండల పరిషత్ కార్యాలయం పైన నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల పరిషత్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తనకు మూడు సంవత్సరాలుగా సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు


చెస్ పోటీలను నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

గంగాధర: మండలంలోని బూర్గుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందరంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

చొప్పదండి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చొప్పదండిలోని గీత విద్యాలయంలో విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పచ్చునూరి తిరుపతి, కార్యదర్శి వల్లాల జగన్, పెద్ది లక్ష్మికాంతం, గుర్రం ఆనంద్ రెడ్డి, గుర్రం విష్ణువర్ధన్‌రెడ్డి, వల్లాల కృష్ణహరి, కొల్లూరి ఆనందం, కొల్లూరి జితేందర్, దూస రాము, చందన్, సందీప్, మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్నకొండలో గుట్కా పట్టివేత

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండలో గుట్కా ప్యాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. చిందం సంతోష్ అనే వ్యక్తి కిరాణ దుకాణంలో 3 వేల రూపాయల విలువగల గుట్కా ప్యాకెట్లను పట్టుకొని కరీంనగర్ ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు అప్పగించినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

జాగృతి విద్యార్థి విభాగంల యువకుల చేరిక


ఉప్పరమల్యాలలో జాగృతి విద్యార్థి విభాగంలో చేరిన యువకులు

గంగాధర: మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో మంగళవారం జాగృతి విద్యార్థి విభాగంలో పలువురు యువకులు చేరారు. జాగృతి విద్యార్థి విభాగం నియోజక వర్గం ఇన్‌చార్జి మ్యాక వినోద్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 30 మందికి కండువాలు కప్పి స్వాగతించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కుర్చీల పంపిణీ

రామడుగు: జిల్లా సర్పంచ్‌ల సంఘం గౌరవాధ్యక్షుడు ఉప్పుల అంజినీప్రసాద్ జన్మదినంను పురస్కరించుకొని రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో జాతీయ యువజన అవార్డీ అలువాల విష్ణు ఆధ్వర్యంలో విద్యార్థులకు కుర్చీలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా గ్రామంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో 10 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త టి విజయ, యువజన నాయకులు కమలాకర్, కనుకయ్య, తిరుపతి, బాపురాజు, రవి, శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో కుర్చీలు పంపిణీ చేస్తున్న విష్ణు

గోలిరామయ్యపల్లిలో కొబ్బరి మొక్కలు పంపిణీ

రామడుగు: మండలంలోని గోలిరామయ్యపల్లిలో మంగళవారం గ్రామస్థులకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్ మొక్కలను అందజేశారు..


గోలిరామయ్యపల్లిలో మొక్కలను పంపిణీ చేస్తున్న అంజనీప్రసాద్

కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన ఆర్‌జేడీ


కేజీబీవీలో వసతులను పరిశీలిస్తున్న ఆర్‌జేడీ

రామడుగు: మండలంలోని వెదిర కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆర్‌జేడీ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్‌తో పాటు తరగతి గదులను తనఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఈవోలు వేణుకుమార్, చోక్కరెడ్డి, ఎస్‌వో శ్రీనివాస్, ఎస్‌వో సరిత తదితరులు ఉన్నారు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.

ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**

Panditi Meenakshi Pavan
Senior Faculty



Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి


అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20 కరీంనగర్
బుధవారం ○ 30- 8 -2017

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


డాక్టర్ టి రంగస్వామికి సన్మానం


విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కరీంనగర్ కల్చరల్: తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల్లో తెలుగుభాషా ప్రాముఖ్యాన్ని ఉపాధ్యా యులు విద్యార్థులకు వివరించారు. కవితారచన, పద్య పఠన పోటీలు జరిపి బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రచయిత, విమర్శకుడు, శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ టి రంగస్వామి హాజరై మాట్లాడారు. మాతృభాషతోనే వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. అధ్యక్షత వహించిన ఎస్ఏసీ ప్రిన్సిపాల్ జి శంకర్ మాట్లాడుతూ తెలుగు భాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలుగు విభాగ అధ్యక్షుడు డాక్టర్ భద్రయ్య గిడుగు రాంమూర్తి సేవలను వివరించారు. అనంతరం డాక్టర్ రంగస్వామి ని సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యామల, రమాదేవి, డాక్టర్ రజనీదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు. మంకమ్మతోట పారమిత పాఠశాలలో కవితా పోటీలు జరిపారు. అతిథులుగా పలు సాహితీ సంస్థల బాధ్యులు ఎ గజేందర్ రెడ్డి, దాస్యం సేనాధిపతి, గంప ఉమాపతి, రిటైర్డ్ హెచ్ఎం నవనీత్ పాల్గొన్నారు. పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ మాతృభాషపై మమకారం పెంచుకోవాలని భాషను కాపాడుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ అరుణ, ప్రిన్సిపాల్ శ్రీకర్ పాల్గొన్నారు. సాహితీ సమాఖ్య పర్యవేక్షణలో జరిగిన కవితా రచనా పోటీల్లో భగవతి పాఠశాల విద్యార్థినులు ఎం శిరీష, సాక్షరి రెడ్డి ప్రథమ, తృతీయ బహుమతులు గెల్చుకున్నారు. వారిని విద్యాసంస్థల చైర్మన్ బి రమణారావు, డైరెక్టర్ బి విజయలక్ష్మి అభినందించారు.

క్రీడల అభివృద్ధికి ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం...

- ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- జాతీయ క్రీడా దినోత్సవంలో ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్


రెజ్లింగ్ పోటలను ప్రారంభిస్తున్న మంత్రి ఈటెల రాజేందర్


రెజ్లింగ్‌లో తలపడుతున్న క్రీడాకారిణులు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి ఎన్ని నిధులైనా విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత హాకీ ఆణిముత్యం ధ్యాన్ చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర క్రీడారంగంలో జిల్లా ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. గతంలో స్టేడియంలో, క్రీడా పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారమై క్రీడాధికారి తన దృష్టికి తీసుకువచ్చారని, వాటన్నింటిని పరిష్కరించినట్లు చెప్పారు. క్రీడల అభివృద్ధికి ఎన్ని నిధులు అవసరమైనా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని, వాటిని సద్వినియోగం చేసుకొని జిల్లాను క్రీడల్లో నంబర్ వన్‌గా నిలపుదామన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ స్థాయి రెజ్లింగ్ పతక విజేతలైన శిరీష, మౌనికల కుటుంబ, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెజ్లింగ్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. జిమ్నాస్టిక్స్, బాస్కెట్‌బాల్, యోగా, జూడో, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, కెనోయింగ్ కయాకింగ్, తదితర క్రీడాంశాల్లో దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, మేయర్ రవీందర్ సింగ్, డీవైఎస్‌వో జి అశోక్, కార్పొరేటర్లు వై సునీల్‌రావు, క్రీడా సంఘాల బాధ్యులు మహిపాల్, రమేశ్ రెడ్డి జనార్దన్ రెడ్డి, కరీం, సిద్దారెడ్డి, కోచ్‌లు సంయుక్తరాణి, కిష్టయ్య, ప్రశాంత్, సంపత్, నాగరాజు, ఆనంద్ పాల్గొన్నారు.

● వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం

జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా పెటా టీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్‌లో వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఈటల రాజేందర్, మేయర్ రవీందర్‌సింగ్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్ వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు.






సన్మానం అందుకున్న పీఈటీలు శ్రీలక్ష్మీ, కొండాల్‌రెడ్డి, రామకృష్ణ, రాజగోపాలచారి, శారద